E-KABURU E-PAPER
# ఈ-కబురు
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
@ekaburu.com
(తేదీ) 02-09-2025 (వారం) మంగళవారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరం: సుప్రీంకోర్టు » 2లో



## వరద నష్టంపై 2 రోజుల్లో సమగ్ర నివేదిక

- 4న నివేదికతో ఢిల్లీకి భట్టి విక్రమార్క నేతృత్వంలో బృందం
- చెరువుల మరమ్మతులు, సహాయక చర్యలు వేగవంతం
- మృతుల కుటుంబాలకు వెంటనే రూ.5 లక్షల పరిహారం
- తీవ్ర ప్రభావిత జిల్లాలకు తక్షణ సాయం కింద రూ.10కోట్లు
- రాష్ట్రంలో 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో నష్టం
- సచివాలయంలో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

ఈకబురు,హైదరాబాద్ : ఇటీవల భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టంపై రెండ్రోజుల్లో నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు వెంటనే రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టంపై సచివాలయంలో సోమవారం సాయంత్రం సీఎం సమీక్ష నిర్వహించారు. వరద నష్టంపై కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు అత్యవసర పనుల కోసం రూ.10 కోట్లు, సాధారణ నష్టం వాటిల్లిన జిల్లాలకు రూ.5 కోట్ల చొప్పున నిధులు విడుదల చేయనున్నట్లు సీఎం ఆదేశించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని సీఎం దృష్టికి వ్యవసాయ శాఖ అధికారులు తీసుకొచ్చారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులకు గండ్లు పడ్డాయని అధికారులు వివరించారు. అయితే వర్షాలు, వరదలతో జరిగిన నష్టంపై అన్ని శాఖలవారీగా నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. గత ఏడాది ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ కేంద్రం నుంచి సరైన సాయం అందకపోవడంపై సీఎం ఆరా తీశారు. తాజా నష్టంపై నివేదిక, నిరుడు నష్టంపై ఇచ్చిన హామీని కేంద్రం నెరవేర్చకపోవడంపైనా నివేదికను రెండ్రోజులుగా ఇవ్వాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని బృందం 4న ఢిల్లీకి వెళ్లి ఈ రెండు నివేదికలను కేంద్ర మంత్రులకు అందజేస్తుందని తెలిపారు.

తరువాయి 2లో

## అఫ్గాన్‌లో భూకంపం



తరువాయి 2లో

- 800 మందికి పైగా మృతి
- 2,800 మందికి గాయాలు
- మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం
- తెరిపిలేని వర్షాలతో సహాయ చర్యలకు ఆటంకం
- భారత్ తక్షణ సాయం.. 15 టన్నుల ఆహారం, వెయ్యి గుడారాలు
- ఆదుకోవాలని అన్ని దేశాలకు తాలిబాన్ ప్రభుత్వం వినతి

ఈకబురు,కాబూల్/ న్యూఢిల్లీ,: భారీ భూకంపం ఆఫ్గానిస్థాన్‌ను కుదిపేసింది. ఇంతవరకు 802 మంది మరణించగా, 2,800 మంది గాయపడ్డారని సోమవారం అధికారవర్గాలు తెలిపాయి. మారుమూల పర్వత ప్రాంతాల్లో భూకంపం సంభవించడం, అక్కడ తెరిపి లేకుండా భారీగా వర్షాలు కురుస్తుండడం, కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉండడంతో సహాయ బృందాలు వెళ్లడం కష్టంగా మారింది. తూర్పు రాష్ట్రాలైన కునార్, నంగరహార్‌లలో ఆదివారం అర్ధరాత్రి భూమి కంపించింది. భూమిలోపల పది కిలోమీటర్ల (5 మైళ్లు) లోతులో భూకంప కేంద్రం నమోదయింది. రెక్టార్ స్కేల్‌పై దీని తీవ్రత 6.0 పాయింట్లుగా రికార్డయింది. అనంతరం రాత్రంతా అయిదుసార్లు భూమి కంపించింది. కునార్ ప్రావిన్స్‌లో మొత్తం మూడు గ్రామాలు పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయాయి. ఈ ప్రాంతంలో మట్టితో నిర్మించిన ఇళ్లే అధికం కావడంతో మృతుల సంఖ్య మరింతగా పెరిగే సూచనలు ఉన్నాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. అయిదు రాష్ట్రాల్లోని సుమారు 10.20 లక్షల మందిపై భూకంప ప్రభావం ఉంటుందని అమెరికా భూగర్భ సర్వే విభాగం అంచనా వేసింది. రోడ్లు పూర్తిగా పాడవడంతో సహాయ బృందాలు వెళ్లలేకపోతున్నాయి. దాంతో సైన్యమే విమానాల ద్వారా క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తోంది. 40 విమానాలు సేవలు అందిస్తున్నాయని, ఇంతవరకు 420 మంది క్షతగాత్రులను తరలించినట్టు సైన్యం ప్రకటించింది. నష్టం అధికంగా ఉండడంతో ఆదుకోవాలని తాలిబన్ ప్రభుత్వం అన్ని దేశాలను కోరింది. 2021లో ఆఫ్గాన్‌లో తాలిబాన్ ప్రభుత్వం ఏర్పాటయిన నుంచి చాలా దేశాలు సహాయాన్ని నిలిపివేశాయి. ఈ నేపథ్యంలో తాలిబన్ ప్రభుత్వం చేసిన ఈ వినతి ప్రాధాన్యం సంతరించుకొంది. అంతర్జాతీయంగా తమను ఆదుకోవాలని ఆరోగ్య శాఖ అధికార ప్రతినిధి షరాఫత్ జమాన్ కోరారు. భారీ వర్షాలు కురుస్తుండడం, రోడ్లు పూర్తిగా పాడవడంతో సహాయ బృందాలు వెళ్లలేకపోతున్నాయని ఐక్యరాజ్యసమితి మానవతా వ్యవహారాల సమన్వయ విభాగం అధికారి కేట్ కారే చెప్పారు. నీటి వనరులు కలుషితం కాకుండా జంతువుల కళేబరాలను వెంటవెంటనే తొలగిస్తున్నట్టు తెలిపారు.

## ఉమ్మడిగా ముందుకెళ్దాం

- ప్రపంచ శాంతి, సుస్థిరతకు భారత్–రష్యా సంబంధాలే మూలస్తంభం
- ప్రధానమంత్రి మోదీ ఉద్ఘాటన
- చైనాలోని తియాంజిన్‌లో రష్యా అధినేత పుతిన్‌తో భేటీ
- ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేతల చర్చలు



తరువాయి2లో


జీఎస్టీ లెక్కలు వచ్చేశాయి..గత నెల ఎంత వసూలైందంటే.. » 4లో



ఆగస్టులో రూ.24 లక్షల కోట్లు: యూపీఐ ఆల్‌టైమ్ రికార్డ్ » 4లో



శ్రీదేవి హిట్ సినిమా రీమేక్‌లో జాన్వీకపూర్! » 5లో



కోహ్లి దేశీ బాయ్!.. రన్ మెషిన్ మాత్రం అతడే: గంభీర్ » 6లో





» 2లో

## భారత్ ఇప్పటికే ఆలస్యం చేసింది: సుంకాలపై ట్రంప్

## ఆ ఇద్దరి వల్లే కేసీఆర్‌కు మరక కల్వకుంట్ల కవిత



- ఆ ఇద్దరి వల్లే కేసీఆర్‌కు మరక: కల్వకుంట్ల కవిత
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు
- కాళేశ్వరం అంశంలో హరీశ్, సంతోష్‌రావుల పాత్ర
- వారిని కాపాడుతూ కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారు
- నాన్నపై సీబీఐ ఎంక్వైరీ పడిన తర్వాత పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత?
- మెఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది.. వారి వెనుక సీఎం రేవంత్ ఉన్నారు..

ఈకబురు,హైదరాబాద్: పార్టీ అధినేత పక్కన ఉంటూ ఆయన పేరు చెప్పుకుని అనేక రకాలుగా లబ్ధి పొందిన వారు చేసిన చెత్త పనుల వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాళేశ్వరం అంశంలో కేసీఆర్‌కు అవినీతి మరక అంటడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌రావుతో పాటు కాంట్రాక్టర్ మెఘా కృష్ణారెడ్డి పాత్ర ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.
కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మేజర్ పాత్ర ఉన్నందునే ఐదేళ్ల పాటు నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావును రెండోసారి ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ దూరంగా పెట్టారన్నారు. అమెరికా పర్యటన నుంచి సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న ఎమ్మెల్సీ కవిత.. సాయంత్రం తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

తరువాయి3లో

## తెలంగాణలోకి మళ్లీ సీబీఐ

కాళేశ్వరం ప్రాజెక్టు కేసుతో పునఃప్రవేశం పరిమితులకు లోబడే అనుమతులు!

గత ప్రభుత్వం నిషేధించిన కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ రాష్ట్రంలోకి మళ్లీ అడుగుపెట్టనుంది. సీబీఐకి సాధారణ అనుమతిని రద్దు చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో నంబరు 51 జారీ చేసింది...




తరువాయి 2లో

## లారీ-వోల్వో బస్సు ఢీకొని నలుగురు మృతి



» 2లో

పాలమూరు జిల్లా కాటవరంలో ఘటన
జోగులాంబ జిల్లాలో నిమజ్జనానికి వెళ్తున్న ట్రాక్టర్‌ని ఢీకొన్న డీసీఎం.. ఇద్దరి మృతి



## చిన్నారులను కిడ్నాప్ చేసి విక్రయిస్తున్న ముఠా అరెస్టు

» 3లో

## ఓట్ల చోరీపై.. త్వరలోనే హైడ్రోజన్ బాంబు!

- మేం బయటపెట్టే వివరాలతో మోదీ ముఖం చూపలేరు
- బీజేపీ వాళ్లు ఇందుకు సిద్ధంగా ఉండాలి: రాహుల్
- బిహార్ సీఎం నితీశ్ అవినీతి భీష్ముడు: తేజస్వీ యాదవ్
- పట్నాలో ముగిసిన 'ఓటర్ అధికార యాత్ర'



» 2లో

మొదటి పేజీ తరువాయి

# వరద నష్టంపై 2 రోజుల్లో సమగ్ర నివేదిక

.5 లక్షల చొప్పున పరిహారం అందజేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టంపై సచివాలయంలో సోమవారం సాయంత్రం సీఎం సమీక్ష నిర్వహించారు. వరద నష్టంపై కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు అత్యవసర పనుల కోసం రూ.10 కోట్లు, సాధారణ నష్టం వాటిల్లిన జిల్లాలకు రూ.5 కోట్ల చొప్పున నిధులు విడుదల చేయనున్నట్లు సీఎం ఆదేశించారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో పంటనష్టం వాటిల్లిందని సీఎం దృష్టికి వ్యవసాయ శాఖ అధికారులు తీసుకొచ్చారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులకు గండ్లు పడ్డాయని అధికారులు వివరించారు. అయితే వర్షాలు, వదరలతో జరిగిన నష్టంపై అన్ని శాఖలవారీగా నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. గత ఏడాది ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ కేంద్రం నుంచి సరైన సాయం అందకపోవడంపై సీఎం ఆరా తీశారు. తాజా నష్టంపై నివేదిక, నిరుడు నష్టంపై ఇచ్చిన హామీని కేంద్రం నెరవేర్చకపోవడంపైనా నివేదికను రెండ్రోజులుగా ఇవ్వాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని బృందం 4న ఢిల్లీకి వెళ్లి ఈ రెండు నివేదికలను కేంద్ర మంత్రులకు అందజేస్తుందని తెలిపారు. ఇక భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలకు వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. నీట మునిగిన విద్యుత్తు సబ్‌స్టేషన్ల స్థానంలో అధునాతన పరికరాలతో కొత్త సబ్‌స్టేషన్లను నిర్మించాలని ఆదేశించారు. కామారెడ్డి, ఆదిలాబాద్, సిరిసిల్ల, అసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో సీఎం మాట్లాడి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగానికి కావాల్సిన అధికారులు, సిబ్బందిని వెంటనే సర్దుబాటు చేయాలని సీఎస్‌ను ఆదేశించారు. ఎస్‌డీఆర్ఎఫ్ నిధులు ఉన్నా నిబంధనల ప్రకారం వాటిని ఖర్చు చేయడంలో అలసత్వం చూపుతున్నారంటూ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా గతంలో నీటి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో సంఘాలు ఉండేవని, ఈ సంఘాలకు సంబంధించి నిబంధనలు పరిశీలించి.. మంత్రి ఉత్తమ్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



మునిసిపాలిటీలు, జీహెచ్ఎంసీ, పంచాయతీరాజ్ పరిధిలో వీధి దీపాల నిర్వహణపై సమీక్షించి పరిష్కారాలతో రావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. చెంగిచర్ల, జియాగూడ, అంబర్‌పేటలోని స్లాటర్ హౌస్‌లల్లో హలాల్, జట్కా సక్రమంగా జరిగేలా చూడాలని, అధునాతన యంత్రాలు వినియోగించాలని సూచించారు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, తాగునీటి సరఫరా, పశుసంవర్ధక శాఖలు సమగ్ర నివేదికలను రెండు రోజుల్లో అందించాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నూతన వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, ఆస్పత్రి భవనాల పనులు వేగవంతం చేసి ప్రారంభోత్సవానికి తేదీలు నిర్ణయించాలనిఅధికారులను ఆదేశించారరు.

**అనుమతుల పేరుతో వేధిస్తే కఠిన చర్యలు**

బహుళ అంతస్తుల భవనాలు, ఇతర నిర్మాణాలలకు సంబంధించి అనుమతుల జారీ విషయంలో జాప్యంపై సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్ఎండీఏ పరిధిలో బిల్డ్‌నౌ కింద ఇస్తున్న పనుల అనుమతలపై సోమవారం పురపాలక శాఖ అధికారులతో సమీక్షించారు. బహుళ అంతస్తుల భవనాలు, గేటెడ్ కమ్యునిటీల నిర్మాణం, ఇతర అనుమతల విషయంలో కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా అలసత్వం చూపుతున్నారని సీఎం మండిపడ్డారు. అనుమతుల జాప్యంలో ఆలస్యానికి కారకులను గుర్తించి వారిని సరెండర్ చేయాలని హెచ్ఎండీఏ కార్యదర్శి ఇలంబర్తిని ఆదేశించారు. ముఖ్యంగా నీటిపారుదల విభాగం అధికారులపై పలు ఆరోపణలు వస్తున్నాయని, వాటిని సహించేదిలేదని హెచ్చరించారు. హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులు, నాలాలకు సంబంధించి లైడార్ సర్వేను తక్షణమే చేపట్టాలని సీఎం ఆదేశించారు. అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు

మొదటి పేజీ తరువాయి

# ఉమ్మడిగా ముందుకెళ్దాం



ఈకబురు,తియాంజిన్: ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి, సుస్థిరతలకు భారత్-రష్యా సంబంధాలే మూలస్తంభమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టంచేశారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం రెండు దేశాలు భుజం భుజం కలిపి పనిచేస్తాయని, ఉమ్మడిగా ముందుకెళ్తాయని అన్నారు. చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ సోమవారం రష్యా అధినేత పుతిన్‌తో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆర్థికం, ఇంధనం, ఎరువులు, వాణిజ్యం, అంతరిక్షం, సాంస్కృతిక, భద్రత తదితర రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకొనే దిశగా చర్చలు జరిగాయి. పుతిన్‌తో సమావేశం అనంతరం మోదీ మాట్లాడారు. ఈ ఏడాది డిసెంబర్‌లో పుతిన్ ఇండియాలో పర్యటించబోతున్నారని, ఆయనకు స్వాగతం పలకడానికి 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని చెప్పారు. భారత్, రష్యా మధ్యనున్న ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రాధాన్యతకు ఇది నిదర్శనమని చెప్పారు. భారత్-రష్యా బంధం కేవలం ఇరుదేశాల ప్రజలకే కాకుండా మొత్తం ప్రపంచానికి కూడా కీలకమేనని వివరించారు.

**అది మానవాళి కోరిక**

ఉక్రెయిన్‌లో శాంతి సాధన కోసం ఇటీవల జరిగిన ప్రయత్నాలను మోదీ స్వాగతించారు. ఉక్రెయిన్‌లో ఘర్షణకు సాధ్యమైనంత త్వరగా తెరపడాలని ఆకాంక్షించారు. ఇందుకోసం భాగస్వామ్య పక్షాలన్నీ కలిసి నిర్మాణాత్మక చర్యలు ప్రారంభించాలన్నారు. అక్కడ యుద్ధం ముగిసి, శాశ్వత శాంతి నెలకొనాలన్నది మొత్తం మానవాళి కోరిక అని ఉద్ఘాటించారు. పుతిన్‌తో భేటీ అనంతరం మోదీ 'ఎక్స్'లో పోస్టుచేశారు. కారులో పుతిన్‌తో కలిసి ప్రయాణిస్తున్న ఫొటోను షేర్ చేశారు. రష్యా అధ్యక్షుడితో అద్భుతమైన చర్చ జరిగిందని పేర్కొన్నారు. కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించామని తెలిపారు. ఉక్రెయిన్ ఘర్షణకు శాంతియుత పరిష్కారం సహా ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నామని వివరించారు. బహుముఖ సంబంధాల్లో చురుగ్గా పురోగతి: పుతిన్ భారత్‌తో బంధానికి ఎల్లప్పుడూ అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పుతిన్ పునరుద్ఘాటించారు. భారత్-రష్యా సంబంధాలు ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేరడం ఆనందంగా ఉందన్నారు. రెండు దేశాలు కలిసి పని చేస్తూనే ఉంటాయని స్పష్టంచేశారు. రెండు దేశాల బహుముఖ సంబంధాలు చురుగ్గా పురోగతి సాధిస్తూనే ఉంటాయన్నారు. వాణిజ్యం, ఆర్థిక సంబంధాలు పూర్తి సానుకూలంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. బహుళ స్థాయి సహకార వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నామని, రెండు దేశాల మధ్య పర్యాటకుల మారోపిడి నానాటికీ వృద్ధి చెందుతోందని, ఐక్యరాజ్యసమితి, బ్రిక్స్, జీ20, ఎస్సీఓ తదితర అంతర్జాతీయ వేదికలపై సన్నిహితంగా, సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని పుతిన్ వెల్లడించారు. ముఖ్యమైన రంగాల్లో భారత్, రష్యా మధ్య ద్వైపాక్షికబంధంపై మోదీ, పుతిన్ సంతృప్తి వ్యక్తంచేశారని భారత ప్రభుత్వం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇరుదేశాల మధ్య ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చాలని వారు నిర్ణయానికొచ్చినట్లు పేర్కొంది. ఒకే కారులో మోదీ, పుతిన్ ప్రయాణం తియాంజిన్‌లో ఆసక్తికర ఘట్టం చోటుచేసుకుంది. ఎస్సీఓ సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధినేత పుతిన్ సోమవారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రష్యాలో తయారైన అరుస్ లిమోజిన్ కారులో ఇరువురు నేతలు ఎస్సీఓ సదస్సు వేదిక నుంచి రిట్జ్-కార్ల్‌టన్ హోటల్‌కు చేరుకున్నారు. ఇరువురు నేతలు ఒకే కారులో కలిసి ప్రయాణించడం, సన్నిహితంగా మాట్లాడుకోవడం అందరి దృష్టిని ఆకర్షించింది. మోదీ, పుతిన్ మధ్య వ్యక్తిగత, వ్యూహాత్మక స్నేహ సంబంధాలకు ఈ ఘటన నిదర్శనమని పరిశీలకులు అంటున్నారు. పుతిన్‌తో సంభాషణ ఎల్లప్పుడూ అర్థవంతంగా, నిర్మాణాత్మకంగా ఉంటుందని మోదీ పేర్కొన్నారు. మోదీతో కలిసి ప్రయాణించాలని మొదట పుతిన్ కోరుకున్నట్లు తెలిసింది. అంతేకాకుండా మోదీ రాక కోసం ఆయన ఎస్సీఓ వేదిక వద్ద 10 నిమిషాల పాటు వేచి చూశారు. హోటల్‌కు చేరుకున్న తర్వాత కూడా కారులోనే 45 నిమిషాలపాటు మాట్లాడుకోవడం విశేషం. అనంతరం హోటల్ లోపల ద్వైపాక్షిక సమావేశం జరిగింది. అంతకుముందు ఎస్సీఓ వేదిక వద్ద మోదీని పుతిన్ ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. పుతిన్‌ను కలుసుకోవడం నాకు సదా ఆనందదాయకం అని మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. మోదీ, పుతిన్, చైనా అధినేత జిన్‌పింగ్ కలిసి ఉన్న చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.





మొదటి పేజీ తరువాయి

# లారీవోల్వో బస్సు ఢీకొని నలుగురి మృతి



ఈకబురు,మూసాపేట: ఓవర్‌టేక్ చేస్తుండగా ట్రైలర్ లారీని వోల్వో బస్సు ఢీకొన్న సంఘటనలో నలుగురు మృతిచెందగా.. ఐదుగురు క్షతగాత్రులయ్యారు. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం, కాటవరం స్టేజీ వద్ద సోమవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. ఆదివారం రాత్రి 11 గంటలకు హైదరాబాద్ నుంచి 32 మంది ప్రయాణికులతో ఏపీలోని ప్రొద్దుటూరుకు బయటుదేరిన వోల్వో బస్సు.. సోమవారం తెల్లవారుజామున 2.30గంటలకు 44వ జాతీయ రహదారిపై.. కాటవరం స్టేజీ వద్దకు చేరుకుంది. ఓవర్‌టేక్ చేసే క్రమంలో ముందు ఇనప చువ్వలతో వెళ్తున్న ట్రైలర్ లారీని వోల్వోబస్సు ఢీకొంది. బస్సు ముందుభాగం నుజ్జునుజ్జవ్వడంతో.. బస్సు క్లీనర్, ఏపీలోని ప్రొద్దుటూరుకు చెందిన కొత్తపల్లి హసన్(39), ప్రయాణికులు నంద్యాలకు చెందిన అష్రాఫ్ ఉన్నీసా బేగం(70), ఎల్లమ్మ(39) దుర్మరణంపాలయ్యారు.

నంద్యాలకు చెందిన సుబ్బారావు గోస్పాడ్(45)అనే ప్రయాణికుడికి తీవ్ర గాయాలవ్వగా.. జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఏపీలోని నంద్యాలకు చెందిన సురేశ్‌రెడ్డి, ప్రొద్దుటూరుకు చెందిన జోషి, ఆళ్లగడ్డకు చెందిన ఓబులేశ్, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. వీరు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా.. ఎల్లమ్మ భర్త రాజారెడ్డి ఏడాదిక్రితం దాయాదులతో గ్రామం లో జరిగిన ఘర్షణలో మృతిచెందారు. ఎల్లమ్మ హైదరాబాద్‌లోని ఓ టిఫిన్‌సెంటర్‌లో పనిచేస్తుండగా.. ఆమె మరణంతో ఏడేళ్ల కుమారుడు సంతోష్ అనాథగా మారాడు. ఎల్లమ్మ మృతదేహం వద్ద సంతోష్ ''అమ్మా.. అమ్మా..'' అంటూ విలపించడం అక్కడి వారిని కలిచివేసింది.

మొదటి పేజీ తరువాయి

# అఫ్గాన్‌లో భూకంపం

రెక్టార్ స్కేల్‌పై దీని తీవ్రత 6.0 పాయింట్లుగా రికార్డయింది. అనంతరం రాత్రంతా అయిదుసార్లు భూమి కంపించింది. కునార్ ప్రావిన్స్‌లో మొత్తం మూడు గ్రామాలు పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయాయి. ఈ ప్రాంతంలో మట్టితో నిర్మించిన ఇళ్లే అధికం కావడంతో మృతుల సంఖ్య మరింతగా పెరిగే సూచనలు ఉన్నాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. అయిదు రాష్ట్రాల్లోని సుమారు 10.20 లక్షల మందిపై భూకంప ప్రభావం ఉంటుందని అమెరికా భూగర్భ సర్వే విభాగం అంచనా వేసింది. రోడ్లు పూర్తిగా పాడవడంతో సహాయ బృందాలు వెళ్లలేకపోతున్నాయి. దాంతో సైన్యమే విమానాల ద్వారా క్షతగాత్రులను ఆస్పత్రికి తరలిస్తోంది. 40 విమానాలు సేవలు అందిస్తున్నాయని, ఇంతవరకు 420 మంది క్షతగాత్రులను తరలించినట్టు సైన్యం ప్రకటించింది. నష్టం అధికంగా ఉండడంతో ఆదుకోవాలని తాలిబన్ ప్రభుత్వం అన్ని దేశాలను కోరింది. 2021లో అఫ్గాన్‌లో తాలిబాన్ ప్రభుత్వం ఏర్పాటయిన నుంచి చాలా దేశాలు సహాయాన్ని నిలిపివేశాయి. ఈ నేపథ్యంలో తాలిబన్ ప్రభుత్వం చేసిన ఈ వినతి ప్రాధాన్యం సంతరించుకొంది. అంతర్జాతీయంగా తమను ఆదుకోవాలని ఆరోగ్య శాఖ అధికార ప్రతినిధి షరాఫత్ జమాన్ కోరారు. భారీ వర్షాలు కురుస్తుండడం, రోడ్లు పూర్తిగా పాడవడంతో సహాయ బృందాలు వెళ్లలేకపోతునున్నాయని ఐక్యరాజ్యసమితి మానవతా వ్యవహారాల సమన్వయ విభాగం అధికారి కేట్ కారే చెప్పారు. నీటి వనరులు కలుషితం కాకుండా జంతువుల కళేబరాలను వెంటవెంటనే తొలగిస్తున్నట్టు తెలిపారు.

**అండగా ఉంటాం: మోదీ**

అఫ్గాన్‌లో భూకంపం కారణంగా భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభించడంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. అండగా ఉంటామని, మానవతా సాయం అందిస్తామని ప్రకటించారు. మరోవైపు తక్షణ సాయం కింద భారత్ 15 టన్నుల ఆహార పదార్థాలను కాబూల్ నుంచి కునార్‌కు పంపించిందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయ్ శంకర్ ఎక్స్ ద్వారా తెలిపారు. 1,000 ఫ్యామిలీ టెంట్లను పంపించినట్టు పేర్కొన్నారు. మంగళవారం నుంచి పలు రకాల సహాయ సామగ్రిని పంపిస్తామని పేర్కొన్నారు. ఆయన అఫ్గాన్ విదేశాంగ శాఖ మంత్రి మావ్లావీ అమీర్ ఖాన్ ముత్తాకీతో మాట్లాడారు. అఫ్గాన్‌లోని తమ బృందాలు సహాయ చర్యల్లో పాల్గొంటున్నాయని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అంటోనియా గుటెర్రస్ ప్రకటించారు. మృతులకు సంతాపం తెలుపుతూ పోప్ లియో సందేశం పంపారు. సాధ్యమైనంత మేర సాయం అందిస్తామని చైనా కూడా ప్రకటించింది. తాలిబన్లు అధికారంలోకి వచ్చిన తరువాత మూడు పెద్ద భూకంపాలు సంభవించడం గమనార్హం.



# ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరం: సుప్రీంకోర్టు

ఈకబురుబిహార్ లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ పై జరిగిన విచారణలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ జాబితా ముసాయిదాపై అభ్యంతరాలను స్వీకరించేందుకు సెప్టెంబర్ ఒకటి డైడ్‌లైన్‌ను పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్లను విచారించింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. ఫిర్యాదుల విషయంలో ఓటర్లకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను ఏర్పాటు చేయాలని బిహార్ లీగల్ సర్వే అథారిటీకి ఆదేశాలు ఇచ్చింది.సెప్టెంబర్ 30 తర్వాత కూడా అభ్యంతరాలను స్వీకరిస్తామని, నామినేషన్ల దాఖలు చివరి తేదీవరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇదే విషయాన్ని కోర్టు పిటిషనర్ల వద్ద ప్రస్తావించింది. కాగా.. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోన్న వేళ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముసాయిదా జాబితాను ఆగస్టు 1న ఈసీ విడుదల చేసింది. దీనిని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేయడంతోపాటు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచింది. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 1లోగా తెలియజేయాలని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ అంశంపైనే తాజా విచారణ జరిగింది. ముసాయిదా జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఈసీ తొలగించిన సంగతి తెలిసిందే. మరోవైపు పౌరసత్వంపై అనుమానాలున్న 3లక్షల మందికి నోటీసులు పంపించినట్లు తెలిపింది.



# భారత్ ఇప్పటికే ఆలస్యం చేసింది: సుంకాలపై ట్రంప్

**ఈ-కబురు,భారత్‌పై విధించిన అధిక సుంకాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమర్థించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికా యంత్రాంగం భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఇప్పటికే ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ మరోసారి సుంకాలపై వ్యాఖ్యలు చేశారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ- రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ ముగిసిన కొన్ని గంటల సమయంలోనే ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. భారత్‌తో వాణిజ్యం పూర్తిగా ఏకపక్ష విపత్తు అని పేర్కొన్నారు. అధిక సుంకాల కారణంగా భారత్‌కు అమెరికా వస్తువులను విక్రయించలేకపోతోందని ఆరోపించారు.**

**అమెరికా సుంకాల వేళ.. దేశ చమురు దిగుమతుల్లో రష్యాదే అగ్రవాటా**

**అమెరికా వస్తువులపై దిగుమతి సుంకాలను సున్నాకు తగ్గించేందుకు భారత్ ముందుకు వచ్చిందని ట్రంప్ అన్నారు. అయితే.. అది ఆలస్యమవుతోందని పేర్కొన్నారు. వారు కొన్నేళ్ల క్రితమే అలా చేసి ఉండాల్సిందని వ్యాఖ్యానించారు. మోదీ-పుతిన్ భేటీ నేపథ్యంలో ట్రంప్ నుంచి ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం. అమెరికాకు భారత్ ఎక్కువ వస్తువులు విక్రయించి.. తక్కువ కొనుగోలు చేస్తుందన్నారు. ఏ దేశంపై వేయనంత సుంకాలను భారత్ అమెరికాపై వేసిందని చెప్పారు. సుంకాలు తగ్గిస్తామని భారత్ ఇప్పుడు ప్రతిపాదిస్తోందని, కానీ, ఇప్పటికే ఆలస్యమైందని ట్రంప్ అన్నారు.**

# ఓట్ల చోరీపై.. త్వరలోనే హైడ్రోజన్ బాంబు!

ఈకబురు,పట్నా, సెప్టెంబరు 1: ఓట్ల చోరీకి సంబంధించి 'హైడ్రోజన్ బాంబు'లాంటి వివరాలను బయటపెట్టబోతున్నామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ప్రకటించారు. అవి చూశాక ప్రధాని మోదీ దేశానికి ముఖం చూపంచలేరని అన్నారు. బిహార్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా గత నెల 16న ఆయన ససారంలో ప్రారంభించిన 'ఓటర్ అధికార్ యాత్ర' సోమవారం పట్నాలో ముగిసింది. 16 రోజుల పాటు 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల గుండా 1,300 కిమీ మేర ఈ యాత్ర సాగింది. ఈ సందర్భంగా పట్నాలో ఇండీ కూటమికి చెందిన బిహార్ మహాగట్‌బంధన్ నేతలు 'గాంధీ సే అంబేడ్కర్' ప్రదర్శన నిర్వహించారు. పోలీసులు వారిని మార్గమధ్యంలోనే డాక్ బంగళా వద్ద ఆపేశారు. అక్కడే గుమిగూడిన ప్రజలనుద్దేశించి రాహుల్ ప్రసంగించారు. బిహార్ విప్లవ రాష్ట్రమని.. ఓట్ల చోరీని అనుమతించబోమని దేశానికి సందేశం ఇచ్చిందని స్పష్టంచేశారు. మహాత్మాగాంధీని చంపిన శక్తులు రాజ్యాంగాన్ని హత్యచేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. దీనిని తాము అనుమతించబోమని.. అందుకే యాత్ర చేపట్టామని తెలిపారు. 'దీనికి అద్భుత స్పందన వచ్చింది. ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి 'ఓట్ల దొంగల్లారా.. గద్దె దిగండి' అని నినదించారు. బీజేపీ వాళ్లు మాకు నల్లజెండాలు చూపారు. వారికో విషయం చెబుతున్నా.. జాగ్రత్తగా వినాలి. ఆటం బాంబు కంటే హైడ్రోజన్ బాంబు పెద్దగా ఉంటుందని మీకు తెలుసా? మహదేవ్‌పురాలో ఆటంబాంబు చూపించాం. ఇప్పుడు హైడ్రోజన్ బాంబుకు సిద్ధంగా ఉండండి. మీ ఓట్ల చోరీ వాస్తవాన్ని ప్రజలు త్వరలో తెలుసుకోబోతున్నారు' అని తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి బిహార్ సీఎం నితీశ్‌కుమార్‌ను చెత్తకుప్పలో పారేస్తాయని అన్నారు. ఒకప్పుడు సోషలిజం గురించి మాట్లాడిన ఆయన.. ఇప్పుడు వాటి ఒడిలో కూర్చున్నారని ఎద్దేవాచేశారు. నితీశ్ అవినీతిలో భీష్మపితామహుడిలా మారారని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ధ్వజమెత్తారు. నితీశ్ మానసిక స్థితి సరిగా లేదని.. ఆయనకు ఎలాంటి విజన్ లేదని.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆయన ప్రభుత్వాన్ని తొలగిస్తారని చెప్పారు. బిహార్లో ఎస్ఐఆర్ చేపట్టడం ద్వారా ప్రధాని మోదీ, అమిత్‌షా ఈసీ సాయంతో ప్రజాస్వామ్యాన్ని తుడిచిపెట్టేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జార్ఖండ్ సీఎం, జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్, వీఐపీ చీఫ్ ముకేశ్ సహానీ, సీపీఐఎంఎల్ లిబరేషన్, సీపీఎం ప్రధాన కార్యదర్శులు దీపాంకర్ భట్టాచార్య, ఎంఏ బేబీ, సీపీఐ నాయకురాలు అనీ రాజా, ఉద్ధవ్ సేన ఎంపీ సంజయ్ రౌత్ తదితరులు పాల్గొన్నారు.

**ఓటర్లను అవమానిస్తున్నారు**

రాహుల్‌గాంధీ 'హైడ్రోజన్ బాంబు' వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. ఆయన దురహంకారంతో ఓటర్లను అవమానిస్తున్నారని.. లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదాను దిగజారుస్తున్నారని ధ్వజమెత్తింది. గతంలో ఆయన వేస్తానని చెప్పిన అణు బాంబు తుస్సుమందని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ సోమవారం ఢిల్లీలో ఎద్దేవాచేశారు. 'బీజేపీ ఘనవిజయాలకు మోసం, ఓట్ల చోరీ కారణమని అనడం ద్వారా కాంగ్రెస్ అగ్ర నేత ఈ దేశ ఓటర్లనే అవమానిస్తున్నారు. ఇది దురహంకారం. ఇందుకుగాను ఆయన్ను శిక్షించాలని ఓటర్లను అభ్యర్థిస్తాం' అన్నారు. రాహుల్ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని.. ఎన్నికలకు, అణుబాంబు, హైడ్రోజన్ బాంబుకు సంబంధమేంటని ప్రశ్నించారు. బిహార్లో కాంగ్రెస్‌కు రాజకీయ మూలాలు లేకపోయినా.. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ రాహుల్‌కు సెకండ్ ఫిడేలుగా మారారని అన్నారు.



మొదటి పేజీ తరువాయి

## హాస్టల్ భవన యజమానుల పై దాడి చేసిన 6గురు నిందితుల అరెస్టు



వివాదానికి కారణమైన హాస్టల్ భవనం

### పరారీలో ప్రధాన నిందితుడు

ఈకబురు, శేరిలింగంపల్లి : గచ్చిబౌలిలో హాస్టల్ భవన యజమానుల మీద రెచ్చిపోయి దాడి చేసిన ప్రైవేటు హాస్టల్ నిర్వాహకులు, వారి అనుచరులు 6గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ వివాదానికి కారణమైన ప్రధాన నిందితుడు, హైటెక్ సిటీ ప్రైవేటు హాస్టల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి పరారీలో ఉన్నాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలి ఇందిరానగర్ లోని కోడూరు మాన్షన్ అనే భవనంలో ఉన్న 20 ప్లాట్లను అమర్నాథ్ రెడ్డి అనే వ్యక్తి 2016లో లీజుకు తీసుకొని ఎవర్ గ్రీన్ స్టే పేరుతో ప్రైవేటు హాస్టల్ నిర్వహిస్తున్నాడు. లీజు గడువు 2020లో ముగియగా, గత ఐదేళ్లుగా అద్దె చెల్లించకుండా, ప్లాట్లు ఖాళీ చేయకుండా యజమానులను అమర్నాథ్ రెడ్డి వేదించసాగాడు. దీంతో యజమానులు కోర్టును ఆశ్రయించగా, కోర్టు హాస్టల్ ను ఖాళీ చేయించాలని తీర్పు ఇచ్చింది. ఈమేరకు ఆగస్టు 25వ తేదీన ప్లాట్ల యజమానులు, అడ్వకేటు, కోర్టు సిబ్బందితో కలిసి హాస్టల్ ఖాళీ చేయించేందుకు రాగా, అమర్నాథ్ రెడ్డి, మరికొంతమంది హాస్టల్ నిర్వాహకులు, అనుచరులతో కలిసి భవన యజమానుల మీద దాడి చేశారు. ఈ దాడిలో పలువురు గాయాలపాలయ్యారు. దీంతో పోలీసులు బిఎన్ఎస్ సెక్షన్ 109(1), 238ల కింద కేసు నమోదు చేసి దామ వెంకట్రావు(40), పాలకొనలు వెంకట సుబ్బిరామిరెడ్డి(55), వెన్నం సూర్యవర్ధన్(40), కాకు మధుసూదన్(30), ఎన్. రాఘవేందర్(20), తానికొండ గోపిక్రిష్ణ(25)లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. దాడికి కారణమైన ప్రధాన నిందితుడు వి.అమర్నాథ్ రెడ్డి పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

## తెలంగాణ నీళ్లను ఆంధ్రకు అప్పగించే కుట్రలు...



రవీందర్ యాదవ్

### సీబీఐ పేరుతో కాళేశ్వరం మూసేసే పన్నాగాలు : రవీందర్ యాదవ్

ఈకబురు, శేరిలింగంపల్లి : కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్ట్ పై కుట్రలకు పాల్పడుతున్నదని శేరిలింగంపల్లి యువనేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ అన్నారు. సోమవారం కాళేశ్వరం ప్రాజెక్ట్ పై విచారణను రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్ట్ ను శాశ్వతంగా మూసేసి, నదీ జలాలను ఆంధ్రాకు తరలించేందుకు సీఎం రేవంత్ కుట్రలో భాగం ఇదన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే ప్రాజెక్ట్ ను పూర్తిగా మూసేయడమేనని మండిపడ్డారు. నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చినట్లు అని ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న శక్తులు, వాటి ఉద్దేశాలేమిటో ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను శేరిలింగంపల్లి గులాబీ శ్రేణులు ఎదుర్కోవాలని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఇది కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదన్నారు. తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే జరుగుతున్నదన్నారు. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటామన్నారు. ఓటుకు నోటు దొంగలు రేవంత్ రెడ్డి, చంద్రబాబులు బీజేపీ డైరెక్షన్‌లో కేసీఆర్‌పై కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ కుట్రలను గమనిస్తున్నారని, ప్రజాక్షేత్రంలో రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం తప్పదని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.

మొదటి పేజీ తరువాయి

## చిన్నారులను కిడ్నాప్ చేసి విక్రయిస్తున్న ముఠా అరెస్టు

» 4గురు ముఠా సభ్యుల అరెస్టు... 6గురు చిన్నారుల రెస్క్యూ
» కిడ్నాప్ ముఠాలో కీలకంగా సిద్దిపేట డాక్టర్
» రోజుల వయసున్న కన్నబిడ్డలను ముఠాకు విక్రయించిన కసాయి తండ్రి బాగోతం బట్టబయలు



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిసిపి వినీత్



లింగంపల్లిలో కిడ్నాప్ కు గురైన బాలుడు అఖిల్ ను తల్లికి అప్పగిస్తున్న దృశ్యం

ఈకబురు, శేరిలింగంపల్లి : ఒంటరిగా కనిపించిన చిన్నారులను కిడ్నాప్ చేసి పిల్లలు లేని తల్లి తండ్రులకు విక్రయిస్తున్న ఓ ముఠాను చందానగర్ పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం 4గురు సభ్యుల ముఠాను అరెస్టు చేసిన పోలీసులు వీరి బారి నుంచి 6గురు చిన్నారులను కాపాడారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సిద్ధిపేటలో నర్సింగ్ క్లినిక్ నిర్వహించే ఓ డాక్టర్ ఉండగా. కిడ్నాప్ ముఠాలో డాక్టర్ కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. గత ఐదేళ్లుగా చిన్నారుల కిడ్నాప్ లకు ఈ ముఠా పాల్పడుతుండగా, లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద చేసిన బాలుడి కిడ్నాప్ పోలీసులకు పట్టించింది. కాగా పోలీసు విచారణలో ఓ కర్కశ తండ్రి నిర్వాకం సైతం బహిర్గతమైంది. రోజుల వయస్సు ఉన్న ఇద్దరు కన్నబిడ్డలను ఈ ముఠాకు కన్నతండ్రే విక్రయించిన విషయం వెలుగు చూడగా, సదరు తండ్రి మీద పోలీసులు కేసు నమోదు చేశారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు సోమవారం మాదాపూర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డిసిపి వినీత్ వెల్లడించారు...

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో నివాసం ఉండే చిలుకూరి రాజు ఆయుర్వేదిక్ మందుల స్టాల్ నిర్వహిస్తుంటాడు. ఇతని వద్దకు పటాన్ చెరుకే చెందిన కూరగాయల వ్యాపారి మహ్మద్ ఆసీఫ్ మందుల కొనుగోలుకు వస్తుండగా, ఇద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. కాగా ఆసిఫ్ అత్త మెదక్ జిల్లా సిద్దిపేటలో ఉన్న ఓ నర్సింగ్ క్లీనిక్ లో ఆయాగా పనిచేస్తుంది. తరచూ తన అత్తను చుసేందుకు వెళ్లే ఆసిఫ్ కు అక్కడి డాక్టర్ రిజ్వానా పరిచయం అయ్యింది. ఢిల్లీలో బిఎంఎస్ ప్రాక్టీస్ చేసినట్లు చెప్పుకుంటున్న రిజ్వానా సిద్ధిపేటలో నర్సింగ్ క్లీనిక్ నిర్వహిస్తుంది. కాగా సులభంగా డబ్బు సంపాదించడం కోసం చిన్నారుల విక్రయానికి పథకం వేసింది. తనవద్దకు వచ్చే పిల్లలు లేని తల్లిదండ్రులకు చిన్నారులను విక్రయించేందుకు భేరం మాట్లాడుకునేది. అనంతరం విషయాన్ని ఆసిఫ్ కు చెప్పగా, ఆసిఫ్ కిడ్నాప్ పనిని రాజుకు అప్పగించేవాడు. రాజు స్థానికంగా రైల్వే స్టేషన్లు, వలస కూలీ కాలనీల్లో రెక్కీ నిర్వహించి ఒంటరిగా ఉన్న ఐదేళ్లలోపు చిన్నారులను కిడ్నాప్ చేసి ఆసిఫ్ కు అప్పగించే వాడు. ఆసిఫ్ సదరు చిన్నారులను రిజ్వానా చెప్పిన వారికి విక్రయించే వాడు. ఈ విధంగా వచ్చిన డబ్బును ముగ్గురు పంచుకునే వారు. ఇదే క్రమంలో ఆగస్టు 26వ తేదీన లింగంపల్లిలో ఇంటి బయట ఆడుకుంటున్న అఖిల్ (5) అనే చిన్నారిని రాజు. అతని స్నేహితుడు మూసాపేట్ లో ఉంటూ మేస్త్రీగా పనిచేసే నర్సింహారెడ్డితో కలిసి కిడ్నాప్ చేసి ఆసిఫ్ కు అప్పగించాడు. కిడ్నాప్ చేసిన అఖిల్ ను రిజ్వాన సూచన మేరకు అసిఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లక్ష్మి అనే మహిళకు 7 లక్షల రూపాయలకు విక్రయించాడు. కాగా అఖిల్ కనిపించకుండా పోవడంతో చందానగర్ పోలీసులకు తల్లి పిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో కిడ్నాప్ ముఠా పోలీసుల చేతికి చిక్కగా, వారు వెల్లడించిన సమాచారంతో ఈ ముఠా కిడ్నాప్ చేసిన 6గురు చిన్నారులను కాపాడారు. గత ఐదేళ్లుగా ఈ ముఠా చిన్నారుల కిడ్నాప్ కు పాల్పడుతున్నట్లు వెల్లడించారు. ఓ ఇద్దరు నెలల వయస్సు ఉన్న చిన్నారులను కన్నతండ్రే ఈ ముఠాకు విక్రయించగా, సదరు చిన్నారులను పిల్లలు లేని తల్లిదండ్రులకు ఈ ముఠా అమ్మినట్లుగా విచారణలో తేలింది. మొత్తం 6గురు చిన్నారులను రక్షించిన పోలీసులు డిసిపిఓ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో తల్లిదండ్రులకు అప్పగించడంతో పాటు తల్లిదండ్రులను గుర్తించని చిన్నారులను రెస్క్యూ హోంకు తరలించారు. అరెస్టయిన నలుగురు నిందితులు రాజు, ఆసిఫ్, రిజ్వానా, నర్సింహారెడ్డిలను రిమాండ్ కు తరలించిన పోలీసులు, ఈముఠాకు కన్న బిడ్డలను విక్రయించిన బాలరాజు అనే వ్యక్తి కోసం గాలింపు చేపట్టారు. ఈ ముఠా నుంచి చిన్నారులను అక్రమంగా దత్తత తీసుకున్న తల్లిదండ్రుల మీద కేసులు నమోదు చేస్తామని డిసిపి తెలిపారు.

**ముఠా చేసిన కిడ్నాప్ లు...**

- నాలుగేళ్ల క్రితం కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి లాస్య అనే నెలల వయస్సు ఉన్న బాలికను కిడ్నాప్ చేసిన ముఠా రాజు బంధువు, సంగారెడ్డి హత్నూర్ కు చెందిన లక్ష్మికి 42వేలకు విక్రయించింది.

సంవత్సరం క్రితం లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపం నుంచి అరుణ్(2)ను కిడ్నాప్ చేసి సంగారెడ్డి గొల్లపల్లికి చెందిన సుజాతకు 2.10లక్షల రూపాయలకు విక్రయించారు.

- మూడు నెలల క్రితం అమ్ములు అనే 5నెలల వయస్సు ఉన్న వలస కూలీల కుమార్తెను లింగంపల్లిలో కిడ్నాప్ చేసిన ముఠా.. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లక్ష్మికి 3.50లక్షలకు విక్రయించారు. ఈ కిడ్నాప్ పై కేసు సైతం నమోదు కాలేదు.

- ఆగస్టు 25న లింగంపల్లి ఫ్లైఓవర్ కింద నుంచి అఖిల్(5)ను కిడ్నాప్ చేసి రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సిరవేణి లక్ష్మికి 7లక్షల రూపాయలకు విక్రయించారు.

- పటాన్ చెరుకు చెందిన నల్ల బాలరాజు అనే తండ్రి 2023లో తన మూడు రోజుల వయస్సు ఉన్న కుమారుడు ఆద్విక్ ను ఈ ముఠాకు అమ్మగా, వీరు చిన్నారిని సంగారెడ్డికి చెందిన మెట్ట దుర్గకు 2.50లక్షల రూపాయలకు విక్రయించారు.

నల్ల బాలరాజు 2024లో మరోసారి ఒక్క రోజు వయస్సు ఉన్న పసికందు ప్రియను ఈ ముఠాకు అమ్మగా, వీరు ఉస్మాన్ నగర్ కు చెందిన మహేశ్వరికి 2లక్షల రూపాయలకు విక్రయించారు.



తల్లిదండ్రుల చెంతకు చేరిన కిడ్నాప్ కు గురైన పలువురు చిన్నారులు

## గణపయ్య ప్రత్యేక పూజల్లో గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

### వైభవంగా గోపన్ పల్లి గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర

ఈకబురు, శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. డివిజన్ పరిధిలోని గోపనపల్లిలో గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బసుత్కర్ జగదీశ్వర్ రావులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ విఘ్నాధిపతి వినాయకుని పూజించడం ద్వారా చేపట్టే పనుల్లో ఆటంకాలు తొలగి, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగుతాయని అన్నారు. గణపతి నవరాత్రులను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు మట్టి విగ్రహాలతోనే పూజలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని అన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, సాయి కిరణ్, ప్రణీత్, జయకర్, నవీన్, నిఖిల్, హేమంత్, తేజ, ప్రసాద్, వంశీ, నరేష్, జస్వంత్, మణికంఠ,రూపేష్,వినీత్, శ్రీను,అజయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గోపన్ పల్లి తాండలో ప్రతిష్టించిన గణనాథుడి నిమజ్జన శోభాయాత్రకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవి కుమార్ యాదవ్ తో కలిసి గంగాధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



గణనాథుడి ప్రత్యేక పూజలు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, హెచ్‌సియూ అధికారులు



రవి కుమార్ యాదవ్ తో కలిసి నిమజ్జన శోభాయాత్రలో గంగాధర్ రెడ్డి

## ప్రముఖ కవి, జర్నలిస్టు మోటూరి నారాయణ రావుకు తెలుగు తేజం పురస్కారం



తెలుగు తేజం పురస్కారం అందుకుంటున్న మోటూరి నారాయణ రావు

ఈకబురు, శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షుడు, ఎస్ వీ ఫౌండేషన్ చైర్మన్ , కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ నారాయణరావును తెలుగు తేజం అవార్డు వరించింది. శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో వ్యవహారిక భాషా తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని నరసారావు పేటరోని భువన చంద్ర టౌన్ ఆడిటోరియంలో జరిగిన తెలుగు భాషా దినోత్సవ సంబరాలలో భాగంగా ప్రముఖ కవి, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోటూరి నారాయణరావుకు తెలుగు తేజం పురస్కారాన్ని అందించారు. తెలుగు భాష, సంస్కృతి, తెలుగు సాహిత్యం, కళల పరిరక్షణ కోసం పనిచేస్తున్న వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులకు, కవులకు, సాహితీవేత్తలకు ఈ అవార్డులను అందించారు. శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, నరసరావుపేట పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, పింగళి వెంకయ్య మనుమడు జీవీఎస్ నరసింహులు,,శ్రీశ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం ఆధ్వర్యంలో కవి సార్వభౌముడు శ్రీనాధుడు ముని మనుమడు కావూరి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మోటూరి నారాయణరావు మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా ఎస్ వీ ఫౌండేషన్,తెలుగు వెలుగు సాహిత్య వేదిక ద్వారా పలు సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న నేపథ్యంలో శ్రీశ్రీ కళా వేదిక వారు తెలుగు తేజం పురస్కారం అందించటం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చమత్కార కవి కేఎల్ కామేశ్వరరావు, కవులు మండికారి బాలాజీ, భోగెల ఉమాకవి, డబ్బీరు గోవిందరావు,బాలచందర్ సాదే,గుర్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఇద్దరి వల్లే కేసీఆర్‌కు మరక కల్వకుంట్ల కవిత



ఈకబురు,హైదరాబాద్: పార్టీ అధినేత పక్కన ఉంటూ ఆయన పేరు చెప్పుకుని అనేక రకాలుగా లబ్ధి పొందిన వారు చేసిన చెత్త పనుల వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాళేశ్వరం అంశంలో కేసీఆర్‌కు అవినీతి మరక అంటడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌రావుతో పాటు కాంట్రాక్టర్ మెఘా కృష్ణారెడ్డి పాత్ర ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మేజర్ పాత్ర ఉన్నందునే ఐదేళ్ల పాటు నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావును రెండోసారి ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ దూరంగా పెట్టారన్నారు. అమెరికా పర్యటన నుంచి సోమవారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్న ఎమ్మెల్సీ కవిత.. సాయంత్రం తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

**ఇలాగైతే పార్టీ ఎలా ముందుకు పోతుంది?**

'కేసీఆర్‌కు అవినీతి మరక అంటడానికి, ఆయనపై ఆరోపణలు రావడానికి కారకులెవరో బీఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ ప్రజలు ఆలోచించుకోవాలి. కేసీఆర్ ప్రజల కోసం ఆలోచిస్తే.. వీళ్లు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై సొంత వనరులు, ఆస్తుల కోసం ఆలోచించారు. కేసీఆర్ కాలిగోటికి సరిపోని వ్యక్తి కేసీఆర్ వైపు వేలెత్తి చూపి సీబీఐ విచారణ జరుపుతా అనేందుకు కారకులు ఎవరు? హరీశ్‌రావు, సంతోష్‌రావు నా మీద వ్యక్తిగతంగా అనేక కుట్రలు చేసినా ఇన్నాళ్లూ పేరు పెట్టి విమర్శించలేదు. కానీ ఇలాంటి వారిని మోస్తూ పోతే పార్టీ ఎలా ముందుకు పోతుంది? బీఆర్ఎస్ నాయకులకు కోపం వచ్చినా చేదు నిజాన్ని జీర్ణించుకోక తప్పదు..'అని కవిత అన్నారు.

**నన్ను విమర్శిస్తే ఖబడ్దార్!**

'హరీశ్, సంతోష్ వెనుక సీఎం రేవంత్ ఉంటూ వాళ్లను అన్ని విషయాల్లో కాపాడుతూ కేసీఆర్‌ను బదనాం చేస్తున్నారు. బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెడుతున్న అవినీతి అనకొండలను ఏమీ అనడం లేదు. అంతర్గతంగా వారి నడుమ ఉన్న అవగాహన బయటకు రావాలి. నన్ను.. బీజేపీ, కాంగ్రెస్, రేవంత్, బండి సంజయ్ నడిపిస్తున్నారని రేపటి నుంచి సోషల్ మీడియాలో విమర్శిస్తే ఖబడ్దార్. నేను ఎవరో చెప్తే ఆడే తోలుమ్మను కాను. నాది కేసీఆర్ రక్తం. స్వతంత్రంగా నేను అనుకున్న విషయాలను చెప్తా. రాజకీయంగా నాకు జరిగే కష్టం, నష్టాన్ని భరించేందుకు సిద్ధం. మా నాన్నకు లేఖ రాసిన నాటి నుంచి నాకు నరకం చూపిస్తూ సోషల్ మీడియాలో ఇష్టం ఉన్నట్లు రాయిస్తున్నారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ అంటే కడుపు రగులుతోంది. అభివృద్ధి విషయంలో కేసీఆర్ నిజాం బాటలోనే నడుస్తారు. కాళేశ్వరం ప్రాజెక్టును 200 ఏళ్ల పాటు గుర్తు పెట్టుకుంటారు. అలాంటి ప్రాజెక్టును నిర్మించిన కేసీఆర్‌పై అభాండాలు వేస్తుంటే గుండె తరుక్కుపోతోంది. మా నాన్న పరువు పోతే నాకు బాధ. కానీ మీకు మాత్రం డబ్బులు కావాలి. ఇలాంటి వ్యక్తులను దూరం పెట్టాలి. బీఆర్ఎస్ నాయకులు తిట్టుకున్నా, స్థానిక ఎన్నికల్లో నష్టం జరుగుతుందని అనుకున్నా సరే. మా నాన్న మీద సీబీఐ ఎంక్వైరీ పడిన తర్వాత పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత?

**ఇష్టారీతిన మాట్లాడితే తోలు తీస్తాం**

ఎన్నికల్లో ఒకసారి ఓడిపోతారు.. మరోసారి గెలుస్తారు. ఇలాంటి దుర్మార్గుల వల్లే ఓడిపోయే పరిస్థితి వచ్చింది. డబ్బులు, టీవీలు, సోషల్ మీడియా ఉన్నాయని ఇష్టారీతిన మాట్లాడితే తోలు తీస్తాం. కేసీఆర్‌పై పీసీ ఘోష్ కమిషన్లు, సీబీఐ విచారణలు వేస్తే తెలంగాణ బంద్‌కు పార్టీ పిలుపునివ్వాలి కదా? కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీసేందుకే సీబీఐ విచారణకు ఆదేశించారు. నేను చెప్పిన పేర్లు ఉన్న వారితో రేవంత్‌కు అవగాహన లేకపోతే వారిపై విచారణ జరపాలి. కేసీఆర్ పేరు చెప్పుకోనిదే రేవంత్‌కు పూట గడవడం లేదు. వాస్తవానికి కేసీఆర్‌కు తెలంగాణ తప్ప.. తిండి, డబ్బు ధ్యాస ఉండదు. విచారణ నుంచి కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు.'అని కవిత పేర్కొన్నారు.

## తెలంగాణలోకి మళ్లీ సీబీఐ

ఈకబురు,గత ప్రభుత్వం నిషేధించిన కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ రాష్ట్రంలోకి మళ్లీ అడుగుపెట్టనుంది. సీబీఐకి సాధారణ అనుమతిని రద్దు చేస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో నంబరు 51 జారీ చేసింది. దీంతో సీబీఐ నేరుగా రాష్ట్రంలో కేసులు నమోదు చేసే అవకాశం లేకుండా పోయింది. తాజాగా, కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ కోసం ఈ కేసును సీబీఐకి అప్పగించాలని అసెంబ్లీలో ప్రకటించింది. ఇది సీబీఐకి రాష్ట్రంలోకి తిరిగి ప్రవేశించడానికి మార్గం సుగమం చేసింది. ఈ కేసు కోసం పాత జీవోను పూర్తిగా రద్దు చేస్తారా? లేక కేవలం ఈ ఒక్క కేసు కోసమే ప్రత్యేకంగా అనుమతి ఇస్తారా? అనే చర్చ మొదలైంది. సీబీఐ మాజీ అధికారుల అభిప్రాయం ప్రకారం, పాత జీవోను పూర్తిగా రద్దు చేసే అవకాశం లేదు. ఒక ప్రత్యేక జీవో లేదా నోటిఫికేషన్ ద్వారా కేవలం కాళేశ్వరం కేసు విచారణ కోసం సీబీఐకి అనుమతి ఇవ్వవచ్చని తెలుస్తోంది. ఈ పద్ధతి వల్ల, ప్రభుత్వం అనుమతి ఇచ్చిన కేసులను మాత్రమే సీబీఐ విచారించగలుగుతుంది. ఇతర కేసులు నమోదు చేయాలంటే మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇది సీబీఐ విచారణను పరిమితం చేస్తుంది.

**నిషేధం.. నిర్ణయం ఆగస్టులోనే!**

రాష్ట్రంలో సీబీఐకి అనుమతి లేదంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, ఆగస్టు 30న నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జీవో 51 అమల్లోకి తెచ్చింది. అనూహ్యంగా సరిగ్గా 2025 ఆగస్టు 31న అంటే మూడేళ్లకు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి అనుమతి ఇచ్చింది. అది కూడా గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరంపై విచారణకు అనుమతించడం గమనార్హం.



# జీఎస్టీ లెక్కలు వచ్చేశాయి.. గత నెల ఎంత వసూలైందంటే..




గడిచిన నెలలో జీఎస్టీ వసూళ్ల లెక్కలు వెల్లడయ్యాయి. ఆగస్టులో వస్తు, సేవల పన్ను రూపంలో రూ.1.86 లక్షల కోట్లు వసూలయ్యాయని, గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 6.5 శాతం అధికమని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. గత నెలలో భారత స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.1.96 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2025 ఏప్రిల్లో జీఎస్టీ వసూళ్లు రూ.2.37 లక్షల కోట్లకు పెరిగాయి.

ఆగస్టులో స్థూల దేశీయ ఆదాయం 9.6 శాతం పెరిగి రూ.1.37 లక్షల కోట్లకు చేరుకోగా, దిగుమతులపై పన్ను 1.2 శాతం తగ్గి రూ.49,354 కోట్లకు పరిమితమైంది. జీఎస్టీ రీఫండ్స్ ఏడాది ప్రాతిపదికన 20 శాతం తగ్గి రూ.19,359 కోట్లకు పరిమితమయ్యాయి.

2025 ఆగస్టులో నికర జీఎస్టీ ఆదాయం రూ .1.67 లక్షల కోట్లుగా ఉంది. ఇది సంవత్సరానికి 10.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. రేట్ల హేతుబద్ధీకరణ, పన్ను శ్లాబుల సంఖ్య తగ్గింపుపై చర్చించే కేంద్రం, రాష్ట్రాలతో కూడిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి రెండు రోజుల ముందు ఈ డేటాను విడుదల చేశారు.

జీఎస్టీలో తదుపరి తరం సంస్కరణలను దీపావళి నాటికి ఆవిష్కరిస్తామని, ఇది సామాన్యులకు 'గణనీయమైన' పన్ను ఉపశమనం కలిగిస్తుందని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రయోజనం చేకూరుస్తుందని స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. సెప్టెంబర్ 3 నుంచి 4 వరకు జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు 5, 18 శాతం రెండు శ్లాబుల పన్నుపై చర్చించనున్నారు.

# ఆగస్టులో రూ.24 లక్షల కోట్లు: యూపీఐ ఆల్‌టైమ్ రికార్డ్

**దేశంలో యూపీఐ వినియోగం రోజురోజుకి పెరుగుతోంది. నేడు ఏ చిన్న వస్తువు కొనాలన్నా.. ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ చేస్తున్నారు. దీంతో లావాదేవీల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆగస్టులో మాత్రమే 20 బిలియన్ లావాదేవీలు దాటినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది.**

ఆగస్టులో జరిగిన మొత్తం లావాదేవీలు (20.01 బిలియన్స్).. జులై (19.47 బిలియన్స్) కంటే 2.8 శాతం ఎక్కువ. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే ఏకంగా 34 శాతం పెరుగుదలను నమోదు చేసినట్లు తెలుస్తోంది. విలువ పరంగా ఆగస్టులో యూపీఐ లావాదేవీలు రూ. 24.85 లక్షల కోట్లు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 24 శాతం ఎక్కువ అని డేటా చెబుతోంది.




సగటున రోజువారీ లావాదేవీల సంఖ్య 645 మిలియన్లకు పెరిగింది. NPCI డేటా ప్రకారం రోజువారీ లావాదేవీ విలువ రూ. 80,177 కోట్లు కావడం గమనార్హం. ఆగస్టు 2న UPI ఒకే రోజులో 700 మిలియన్ లావాదేవీలను దాటి సరికొత్త రికార్డును సృష్టించింది. రియల్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై నిషేధం ఉన్నప్పటికీ ఆగస్టులో ఈ పెరుగుదల నమోదైంది.

జూన్‌లో UPI ద్వారా రూ.24.04 లక్షల కోట్ల విలువైన 18.40 బిలియన్ లావాదేవీలు జరిగాయి. ఆ తర్వాత నెలలో ఇది 19.47 బిలియన్ లావాదేవీలకు పెరిగింది, ఇది జూన్‌తో పోలిస్తే 5.8 శాతం పెరుగుదల, లావాదేవీ విలువ రూ.25.08 లక్షల కోట్లకు పెరిగింది. ఇలా ప్రతి నెలా యూపీఐ లావాదేవీలు పెరుగుతూనే ఉన్నాయి.




# టారిఫ్‌ల ప్రభావం.. ఎదుర్కొనేందుకు పరిష్కారం

అమెరికా విధించిన 50% టారిఫ్‌ల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కార్యాచరణ ప్రణాళికపై ప్రభుత్వం పనిచేస్తున్నట్టు కేంద్ర ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అనురాధ ఠాకూర్ తెలిపారు. 'అధిక ఉపాధి కల్పిస్తున్న కొన్ని పరిశ్రమలు అమెరికాపై ఎక్కువగా ఆధారపడి ఉన్నాయి. అలాంటి పరిశ్రమలపై ఎక్కువ ప్రభావం పడొచ్చు. ఈ ప్రభావం ఎంతన్నది ప్రభుత్వం మదిస్తోంది. తగిన పరిష్కారాల కోసం కృషి చేస్తోంది' అని చెప్పారు.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**సోమవారం ఉదయం లాభాల్లో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ క్లోజ్ అయ్యే సమయానికి లాభాల్లోనే ముగిశాయి. సెన్సెక్స్ 554.84 పాయింట్లు లేదా 0.70 శాతం పెరిగి 80,364.49 వద్ద, నిఫ్టీ 198.20 పాయింట్లు లేదా 0.81 శాతం పెరిగి 24,625.05 వద్ద నిలిచాయి.**

శ్యామ్ సెంచరీ ఫెర్రస్, జిందాల్ పాలీ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ, బీఎస్ఎల్, అట్లాంటా, ఆర్పీపీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరగా.. పావ్నా ఇండస్ట్రీస్, రాయల్ ఆర్చిడ్ హోటల్స్, ట్రెరుఘురా సొల్యూషన్స్ లిమిటెడ్, విష్ణు ప్రకాష్ ఆర్ పుంగ్లియా, స్టెర్లైట్ టెక్నాలజీస్ కంపెనీలు నష్టాలను చవిచూశాయి.

# కనీవినీ ఎరుగని డీల్స్.. ఫెస్టివల్ సేల్స్: ఎప్పుడంటే..




**భారతదేశంలో పండుగ సీజన్ మొదలైపోయింది. ఈ కామర్స్ దిగ్గజాలైన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ 'ఫెస్టివల్ సేల్స్' ప్రకటించడానికి సన్నద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగానే.. స్మార్ట్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, ఫ్యాషన్ వంటి వాటిపై భారీ డిస్కౌంట్స్, ఆఫర్స్ అందిస్తాయి.**

అమెజాన్ ఫెస్టివల్ సేల్ తేదీని అధికారికంగా వెల్లడించలేదు. అయితే ఇది నవరాత్రి & దీపావళి పండుగ సీజన్‌లో ఉండే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఎప్పటిలాగానే.. ప్రైమ్ సభ్యులకు సేల్ ప్రారంభమయ్యే 24 గంటల ముందు యాక్సెస్ లభిస్తుంది.

బ్లాక్‌బస్టర్ డీల్స్, ట్రెండింగ్ డీల్స్, టాప్ 100 డీల్స్ వంటి అనేక రకాల సదుపాయాలను అమెజాన్ అందించనున్నట్లు తెలుస్తోంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రెడిట్, డెబిట్ కార్డులపై 10 శాతం తక్షణ తగ్గింపుతో పాటు ఈఎంఐ లావాదేవీలతో సహా ప్రత్యేక బ్యాంక్ ఆఫర్‌లు కూడా అందుబాటులో ఉంటాయి. ఎక్స్ఛేంజ్ ఆఫర్స్ కూడా లభించనున్నాయి.

ఇక ఫ్లిప్‌కార్ట్ విషయానికి వస్తే.. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ 2025కి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ల్యాప్‌టాప్‌లు, టీవీలు, స్పీకర్లు, కెమెరాలు మొదలైనవాటి మీద.. అద్భుతమైన డిస్కౌంట్‌లు లభించే అవకాశం ఉంది. అయితే ఈ సేల్ తేదీకి సంబంధించిన వివరాలను సంస్థ వెల్లడించలేదు. అయితే ఈ సేల్ ప్రారంభమవ్వనికి ముందే ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులకు షాపింగ్ చేయడానికి యాక్సెస్ లభిస్తుంది.



# చైనా బ్రాండ్ కార్లు.. 10వేల మంది కొన్నారు

ప్రముఖ చైనా వాహన తయారీ సంస్థ అయిన బీవైడీ.. భారతదేశంలో అతి తక్కువ కాలంలోనే అధిక ప్రజాదరణ పొందింది. కంపెనీ ఇండియాలో 10000వ ప్యాసింజర్ కారును డెలివరీ చేసినట్లు ఇటీవల ప్రకటించింది.

2021 చివరిలో భారతదేశంలో తన మొదటి ప్యాసింజర్ వాహనాన్ని ఈ6 ఎలక్ట్రిక్ కారును విడుదల చేసింది. మొదట్లో కమర్షియల్ విభాగాన్ని దృష్టిలో ఉంచుకుని కార్లను లాంచ్ చేసిన బీవైడీ ఇండియా.. ఆ తరువాత ప్యాసింజర్ కార్లను లాంచ్ చేసింది.

BYD ప్రస్తుతం భారత మార్కెట్లో నాలుగు కార్లను (సీల్, ఆట్టో, ఈ6, ఈమ్యాక్స్7) విక్రయిస్తోంది. రాబోయే రోజుల్లో తన లైనప్‌ను పెంచుకోవడంలో భాగంగా.. కంపెనీ ఆట్టో 2 లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. ఇది క్రెటా ఈవీ కారుకు ప్రధాన ప్రత్యర్థిగా ఉంటుందని సమాచారం.

ప్రపంచవ్యాప్తంగా.. బీవైడీ 13 మిలియన్లకు పైగా ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించింది. దీని వల్ల 2025 జులై 31 నాటికి 106.52 బిలియన్ కిలోగ్రాముల కార్బన్ ఉద్గారాలను ఆదా చేయడంలో కంపెనీ సహాయపడింది. ఇది దాదాపు 1.77 బిలియన్ చెట్లు గ్రహించిన CO2కు సమానం. ఈ కంపెనీ వరుసగా మూడు సంవత్సరాలుగా కాంటార్ బ్రాండ్‌జెడ్ ద్వారా టాప్ 10 అత్యంత విలువైన గ్లోబల్ ఆటోమోటివ్ బ్రాండ్‌లలో ఒకటిగా నిలిచింది, 2025లో దీని బ్రాండ్ విలువ USD 14.4 బిలియన్లు, ఇది సంవత్సరానికి 43.6% వృద్ధిని సూచిస్తుంది.

# అనుష్కతో రానా ఫోన్ ఇంటర్వ్యూ.. వచ్చే ఏడాది నుంచి వరుసగా సినిమాలు చేస్తా!



**ఎలాంటి పాత్రలోనైనా తనదైన శైలిలో నటించి మెప్పిస్తారు అనుష్క. ఇప్పుడు 'ఘాటీ' అంటూ భిన్నమైన కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె ప్రధానపాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. చింతకింది శ్రీనివాసరావు కథ అందించారు. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో అనుష్క ఆఫ్‌స్క్రీన్‌లో పాల్గొంటున్నారు. తాజాగా నటుడు రానా ఆమెతో ఫోన్‌లో ఓ ఇంటర్వ్యూ చేశారు. అందులో అనుష్క 'ఘాటీ' విశేషాలను పంచుకున్నారు.**

''ఆంధ్రా ఒడిశా బార్డర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. 'బాహుబలి', 'అరుంధతి' తర్వాత వరుసలో 'ఘాటీ' నిలుస్తుంది. ఇందులోని వయోలెన్స్‌ను పక్కన పెడితే.. ఈ కథ ఇప్పటి సమాజంలోని పరిస్థితులకు సరిపోతుంది. క్రిష్ నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. 'వేదం'లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో అదీ ఒకటి. ఇప్పుడు 'ఘాటీ'లో 'శీలావతి' కూడా అలాంటి గుర్తింపునే ఇస్తుంది'' అని చెప్పారు.

'ఇకపై ఇలానే మూడేళ్లకు ఒక సినిమా చేస్తావా, నిన్ను కలిసి సుమారు 10 ఏళ్లు అవుతోంది' అని రానా అడగ్గా దానికి స్వీటీ నవ్వుతూ బదులిచ్చారు. ''మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటున్నాను. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తా. అలాగే అందరి ముందుకు కూడా వస్తాను. మా ఇళ్లలో జరిగే పెళ్లిలకు కూడా వెళ్లడం లేదు. అందరూ ఎప్పుడు కనిపిస్తావ్ అని అడుగుతున్నారు. త్వరలోనే కనిపిస్తాను'' అని చెప్పారు. ఇక 'ఘాటీ'ని అంగీకరించినప్పుడే ఆమె ఈ సినిమా ప్రచారంలో భాగం కానని చెప్పినట్లు నిర్మాత ఇటీవలే చెప్పిన విషయం తెలిసిందే.

# హారర్ ఫ్రాంచైజీలోకి రష్మిక.. దెయ్యం పాత్రలో!



**ప్రస్తుత పాన్ ఇండియా ట్రెండ్‌లో ఎక్కువగా సక్సెస్ అయిన హీరోయిన్ రష్మిక. గత కొన్నేళ్లలో యానిమల్, ఛావా, పుష్ప 2 తదితర చిత్రాలతో ఈమె రేంజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. అయితే ఒకే తరహా చిత్రాలు అని కాకుండా డిఫరెంట్ పాత్రలు చేస్తూ బిజీగా ఉంది. ప్రస్తుతం ఈమె చేతిలో 'గర్ల్ ఫ్రెండ్' అనే ఫీమేల్ ఓరియెంటెడ్ మూవీ, అలానే 'థామా' అనే హారర్ చిత్రంలోనూ చేస్తోంది.**

'థామా' హిందీ సినిమా. ఇందులో వ్యాంపైర్ తరహా పాత్ర రష్మిక కనిపిస్తుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. అలానే దెయ్యంగానూ కనిపించే అవకాశాలున్నాయని మాట్లాడుకుంటున్నారు. ఇప్పుడు దక్షిణాదిలో తీసే హారర్ చిత్రంలోనూ రష్మికకు క్రేజీ ఆఫర్ వచ్చిందని, ఇందులో ఈమె దెయ్యంగా నటించనుందని అంటున్నారు. ఇదంతా కాంచన 4 కోసమే అని సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే మాత్రం ఈ ప్రాజెక్ట్‌పై హైప్ పెరగడం గ్యారంటీ.

కొరియోగ్రాఫర్ నుంచి హీరోగా మారిన రాఘవ లారెన్స్.. 'కాంచన' సిరీస్‌తో చాలా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ ఫ్రాంచైజీలో ముని, కాంచన, కాంచన 2, కాంచన 3 చిత్రాలు వచ్చాయి. ప్రస్తుతం నాలుగో భాగం షూటింగ్ జరుగుతోంది. ఇందులో పూజా హెగ్డే హీరోయిన్. ఈ విషయాన్ని ఇదివరకే బయటపెట్టారు. ఇప్పుడు రష్మిక కూడా ఈ ప్రాజెక్టులో భాగమైందని, దెయ్యంగా కనిపించబోతుందని టాక్ వినిపిస్తుంది. మరి ఇది ఎంతవరకు నిజమనేది తెలియాల్సి ఉంది.

సాధారణంగా కాంచన సిరీస్ సినిమాల్లో ముగ్గురు నలుగురు హీరోయిన్లు ఉంటారు. రూమర్స్ బట్టి చూస్తుంటే రష్మిక.. దెయ్యం పాత్ర చేయడం నిజమేనేమో అనే సందేహం కలుగుతుంది. ఒకవేళ ఇది ఫిక్స్ అయితే మాత్రం రష్మికని ఎలా చూపిస్తారనే ఆసక్తి కచ్చితంగా ఏర్పడుతుంది.

# ఖరీదైన కారు కొన్న సీనియర్ నటి.. ధర ఎంతంటే?

**ప్రముఖ బాలీవుడ్ నటి, హేమ మాలిని ఖరీదైన కారును కొనుగోలు చేసింది. తన కొత్త కారుకు పూజ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ లగ్జరీ కారు విలువు దాదాపు రూ.75 లక్షలకు పైగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఇది చూసిన అభిమానులతో పాటు నెటిజన్స్ సైతం అభినందనలు చెబుతున్నారు.**

**బాలీవుడ్‌లో డ్రీమ్ గర్ల్‌పై పేరున్న హేమ మాలిని పలు సూపర్ హిట్ సినిమాల్లో నటించారు. పలువురు అగ్ర హీరోల సరసన మెప్పించారు. 1970-80 సమయంలో స్టార్ హీరోయిన్‌గా రాణించారు. ఆమె చివరిసారిగా 2020లో విడుదలైన సిమ్లా మిర్చి చిత్రంలో కనిపించింది. ప్రస్తుతం మధుర నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు.**





# శ్రీదేవి హిట్ సినిమా రీమేక్‌లో జాన్వీకపూర్!

**శ్రీదేవి, రజనీకాంత్, సన్నీదేవోల్ నటించిన హిట్ సినిమా 'చాల్‌బాజ్'. 1989లో వచ్చిన ఈ చిత్రం నటన పరంగా శ్రీదేవి కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల లిస్ట్‌లో ముందు వరుసలో ఉంటుంది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ రీమేక్ ఇప్పటికే ఎన్నోసార్లు బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి ఇది హాట్‌టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో ఓ బడా నిర్మాత జాన్వీకపూర్‌తో ఈ సినిమా తీయనున్నట్లు వార్తలు వస్తున్నాయి.**

**తన తల్లి శ్రీదేవికి సంబంధించిన విషయాలే కాదు.. ఆమె నటించిన ప్రతి చిత్రం తనకు ఓ ఎమోషన్ అని జాన్వీకపూర్ ఎప్పుడూ చెబుతుంటారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఆమెతో అనుబంధాన్ని పంచుకుంటుంటారు. అందుకే 'చాల్‌బాజ్'లో శ్రీదేవి పాత్రను పోషించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలుస్తోంది. జాన్వీకి ఇష్టమైన శ్రీదేవి సినిమాల్లో 'చాల్‌బాజ్' కూడా ఒకటని చాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర కోసం గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. సెప్టెంబర్ చివరినాటికి ఈ రీమేక్‌పై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీనికి దర్శకుడు ఎవరు అనే విషయాన్ని కూడా త్వరలోనే వెల్లడించనున్నారట.**

**గతంలో ఈ సినిమాను 'చాల్‌బాజ్ ఇన్ లండన్' పేరుతో రీమేక్ చేయాలని భావించారు. శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు పోస్టర్లు కూడా విడుదల చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ కొన్ని కారణాల వల్ల మధ్యలోనే ఆగిపోయింది. ఇప్పుడు జాన్వీ నటించనున్నట్లు వార్తలు రావడంతో మరోసారి ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'చాల్‌బాజ్'లో శ్రీదేవి ద్విపాత్రాభినయంలో కనిపించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు జాన్వీ కూడా అలానే కనిపిస్తారా లేదంటే రీమేక్ కథలో మార్పులు చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ బ్యూటీ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే 'పరమ్ సుందరి'తో పలకరించారు. త్వరలోనే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు . అక్టోబర్ 2న ఈ చిత్రం విడుదల కానుంది. దీనితో పాటు తెలుగులో 'పెద్ది'లో నటిస్తున్నారు.**



# హాలీవుడ్‌పై గురి

**నాని కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమా హాలీవుడ్‌పై గురి పెట్టింది. అంతర్జాతీయ స్థాయిలో ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా చిత్రబృందం ప్రణాళికలు రచించింది. అందులో భాగంగానే కనెక్ట్ మోబ్‌సీన్ అనే హాలీవుడ్ ఏజెన్సీతో చర్చలు చేస్తోంది. 'అవతార్' సహా ఎన్నో సినిమాలకి మార్కెటింగ్, ప్రచార వ్యూహాల్ని అందించిన సంస్థ ఇది. ప్రపంచవ్యాప్తంగా విడుదలని దృష్టిలో ఉంచుకుని ఈ సినిమా కోసం ప్రఖ్యాత హాలీవుడ్ నటుడిని ఎంపిక చేయడంపై కూడా దృష్టిపెట్టినట్టు చిత్రబృందం వెల్లడించింది. గ్లోబల్ సినిమాకి తగ్గట్టుగానే సినిమా ప్రచార కార్యక్రమాల్ని చేపడుతున్నట్టు తెలిపింది. విజయవంతమైన 'దసరా' తర్వాత నాని కథానాయకుడిగా... శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. ఎస్.ఎల్.వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఇందులో బాలీవుడ్ నటుడు రాఘవ్ జుయల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలుగుతోపాటు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లిష్, స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రానికి సంగీతం: అనిరుధ్, ఛాయాగ్రహణం: సి.హెచ్.సాయి.**

# టాలీవుడ్ సినిమాలు అందుకే రూ.1000 కోట్లు వసూలు చేస్తాయి: శివకార్తికేయన్

**శివకార్తికేయన్ హీరోగా మురుగదాస్ తెరకెక్కించిన చిత్రం 'మదరాసి' . సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో హైదరాబాద్ వేదికగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. అందులో శివకార్తికేయన్ మాట్లాడుతూ.. టాలీవుడ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కంటెంట్ బాగుంటే నిర్మాతలు ఖర్చు విషయంలో రాజీ పడరని అన్నారు.**

''చిరంజీవి, మహేశ్‌బాబు లాంటి స్టార్‌స్‌ను డైరెక్ట్ చేసిన మురుగదాస్ దర్శకత్వంలో సినిమా చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకు నా ప్రాణస్నేహితుడు అనిరుధ్ సంగీతం ఇచ్చారు. ఆ మ్యూజిక్‌లో ఫైర్ ఉంటుంది. ఆయన సంగీతం అందిస్తే సినిమా కచ్చితంగా హిట్ అవుతుంది. నిర్మాత ప్రసాద్ గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఆయన చాలా పెద్ద సినిమాలను నిర్మించారు. కంటెంట్ నచ్చితే ఆయన ఖర్చు విషయంలో రాజీ పడరు. తెలుగు సినిమాలు అందుకే తరచూ రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరుతున్నాయి. రుక్మిణీ చాలా టాలెంటెడ్. ఆమెతో కలిసి మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. ఇందులో యాక్షన్ సన్నివేశాలు మరో స్థాయిలో ఉంటాయి. సక్సెస్ కంటే మీ ప్రేమాభిమానాలే నాకు ముఖ్యం'' అని తెలిపారు.

**మీరు ఇండస్ట్రీకి రావడానికి, మిమిక్రీ చేయడానికి ఎవరు స్ఫూర్తి?**

శివకార్తికేయన్: ఇండస్ట్రీకి రావడానికి రజనీకాంత్ స్ఫూర్తి. నేను కాలేజీలో ఉన్నప్పటి నుంచే మిమిక్రీ చేసేవాడిని.

**మీరు హీరో కాకముందు నుంచి మిమ్మల్ని నమ్మిన వ్యక్తులు ఎవరు?**

శివకార్తికేయన్: నా స్నేహితులు నన్ను మొదటినుంచి ప్రోత్సహించారు. నేను ఉన్నతస్థానాలకు వెళ్తానని నమ్మారు. అలానే నా భార్య ఆర్తి కూడా నన్ను ఎంతగానో నమ్మింది. సినిమాల్లోకి రాకముందే నన్ను నమ్మి పెళ్లి చేసుకుంది. అప్పట్లో నాకు మంచి శాలరీ కూడా లేదు. అయినా నాపై నమ్మకంతో నావెంట నడిచింది. ఆమె నా జీవితంలోకి వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది.

**ఒకవేళ యాక్టర్ కాకపోయి ఉంటే ఏమయ్యేవారు?**

శివకార్తికేయన్: మా నాన్నలాగా పోలీస్ అయ్యేవాడిని.



# రో-కో రాక కోసం.. వేయి కళ్లతో..!

**టీమ్ఇండియా దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టీ20, టెస్ట్ ఫార్మాట్‌కు తమ రిటైర్మెంట్లను ప్రకటించారు. ఇకపై వారు కేవలం వన్డే క్రికెట్‌లో మాత్రమే టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించనున్నారు. వీరిద్దరూ చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా న్యూజిలాండ్‌తో టీమ్ఇండియాకు జరిగిన ఫైనల్ పోరులో కనిపించారు. అప్పటి నుంచి వారు అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నారు. మైదానంలో వీరిని చూసేందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.**




**ఆసీస్‌తోనే తలపడబోయేది..**

అయితే రోహిత్, విరాట్.. తిరిగి మైదానంలో కనిపించడానికి మరో 48 రోజుల సమయం ఉంది! ఆసియా కప్.. సెప్టెంబర్ 9 నుంచి టీ20 ఫార్మాట్లో యూఏఈ వేదికగా జరగనుంది. రోకో ద్వయం ఇప్పటికే పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో ఈ మెగా టోర్నీలో ఆడబోరు. అయితే టీమ్ఇండియా.. అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఇందులో భాగంగా భారత జట్టు.. ఆసీస్‌తో మూడు వన్డేలు, అయిదు టీ20ల్లో పాల్గొననుంది. మూడు వన్డేల సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ సందడి చేయనున్నారు. ఈ మేరకు వీరిద్దరూ ఇప్పటికే తమ ప్రాక్టీస్ ప్రారంభించారు. ప్రస్తుతం కుటుంబంతో సహా లండన్‌లో ఉన్న విరాట్ కోహ్లీ అక్కడి ఇండోర్ నెట్స్‌లో చెమటోడ్చుతున్నాడు. రోహిత్ శర్మ తాజాగా బ్రాంకో టెస్ట్ సైతం పాసయ్యాడు. విరాట్ కోహ్లీ ఇంకా దీనికి హాజరు కావాల్సి ఉంది.

**ఈ మ్యాచ్‌లు చాలా కీలకం**

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. 2027 వన్డే వరల్డ్ కప్ వరకు జట్టులో కొనసాగాలనే ఆశయంతో ఉన్నారు! వరల్డ్ కప్ విజయంతో ఘనంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని చూస్తున్నారు. అభిమానులూ అదే కోరుకుంటున్నారు. అప్పటికి విరాట్ కోహ్లీకి 39, రోహిత్ శర్మకు 40 సంవత్సరాలు వస్తాయి. అయితే అంత వరకు ఫామ్, ఫిట్‌నెస్ కాపాడుకోవడమే అసలు సమస్య. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీస్‌లో వీరి ప్రదర్శన ఆధారంగా సెలక్టర్లు ఓ అంచనాకు వచ్చే అవకాశం ఉంది.




అయితే ప్రస్తుతం వన్డేల కన్నా, టీ20లకు ప్రాధాన్యం, ఆదరణ పెరిగింది. అందుకే వన్డేల సంఖ్య తగ్గి, టీ20ల సంఖ్య పెరిగింది. ఇప్పటి నుంచి వచ్చే వన్డే ప్రపంచకప్ మధ్య కనీసం 27 వన్డే మ్యాచ్‌లు ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ.. వన్డే వరల్డ్ కప్‌లో ఆడాలనే తమ కలను సాకారం చేసుకోవాలంటే.. ఈ మ్యాచుల్లో తప్పకుండా రాణించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా, ఆస్ట్రేలియా టూర్ ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే వీరి ఎంపిక పైనా ఇప్పటికీ సందిగ్ధత కొనసాగుతోంది. అలాగే ఈ సిరీసే వీరికి చివరిది కానుందనే ఊహాగానాలూ వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా వీరిద్దరూ రాణించినంత కాలం వీరిని జట్టుకు దూరం చేసే సాహసం సెలక్టర్లు చేయకపోవచ్చని పలువురు క్రికెట్ పండితులు విశ్లేషిస్తున్నారు.




## క్వార్టర్స్‌లో జెస్సికా

**న్యూయార్క్:** యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ మహిళల సింగిల్స్ విభాగంలో గత ఏడాది రన్నరప్ జెస్సికా పెగూలా (అమెరికా) క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో నాలుగో సీడ్ జెస్సికా 6-1, 6-2తో అమెరికాకే చెందిన ప్రపంచ 58వ ర్యాంకర్ ఆన్ లీపై గెలుపొందింది. కేవలం 54 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో జెస్సికా రెండు ఏస్‌లు సంధించి, ఒక డబుల్ ఫాల్ట్ చేసింది.

నెట్ వద్దకు 15 సార్లు దూసుకొచ్చి 12 సార్లు పాయింట్లు గెలిచింది. తన సర్వీస్‌ను ఒకసారి కోల్పోయిన జెస్సికా ప్రత్యర్థి సర్వీస్‌ను ఆరుసార్లు బ్రేక్ చేసింది. 12 విన్నర్స్ కొట్టిన ఆమె 12 అనవసర తప్పిదాలు చేసింది. మరోవైపు ప్రపంచ రెండో ర్యాంకర్ స్వియాటెక్ (పోలాండ్) ప్రిక్వార్టర్ ఫైనల్ చేరింది. మూడో రౌండ్‌లో స్వియాటెక్ 7-6 (7/2), 6-4తో కలిన్‌స్కాయ (రష్యా)పై నెగ్గింది.

**జ్వెరెవ్‌కు చుక్కెదురు**

పురుషుల సింగిల్స్ విభాగంలో మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) పోరాటం ముగిసింది. మూడో రౌండ్‌లో జ్వెరెవ్ 6-4, 6-7 (7/9), 4-6, 4-6తో ఫెలిక్స్ అలియాసిమ్ (కెనడా) చేతిలో ఓడిపోయాడు. డిఫెండింగ్ చాంపియన్, టాప్ సీడ్ యానిక్ సినెర్ (ఇటలీ), ఎనిమిదో సీడ్ డిమినార్ (ఆస్ట్రేలియా), పదో సీడ్ లొరెంజో ముసెట్టి (ఇటలీ) ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టారు. మూడో రౌండ్‌లో సినెర్ 5-7, 6-4, 6-3, 6-3తో షపోవలోవ్ (కెనడా)పై గెలిచాడు.

**యూకీ జోడీ బోణీ**

పురుషుల డబుల్స్ విభాగంలో యూకీ బాంబ్రీ (భారత్)-మైకేల్ వీనస్ (న్యూజిలాండ్) జోడీ శుభారంభం చేసింది. తొలి రౌండ్‌లో యూకీ-వీనస్ 6-0, 6-3తో గిరోన్-లెర్నర్ టియెన్ (అమెరికా)లపై గెలిచారు.



## ఏఎఫ్‌సీ మహిళల చాంపియన్స్ లీగ్‌కు ఈస్ట్ బెంగాల్ క్లబ్ అర్హత

దేశవాళీ ఫుట్‌బాల్‌లో మేటి జట్టు ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్ మరో ఘనతను సాధించింది. తొలి ప్రయత్నంలోనే ఆసియా ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఎఫ్‌సీ) మహిళల చాంపియన్స్ లీగ్ ప్రధాన టోర్నమెంట్‌కు అర్హత సాధించింది. భారత మహిళల లీగ్ చాంపియన్ హోదాలో ఆసియా చాంపియన్స్ లీగ్ ప్రిలిమినరీ టోర్నీలో ఈస్ట్ బెంగాల్ జట్టు పోటీపడే అవకాశాన్ని దక్కించుకుంది. కంబోడియాలో జరిగిన ఈ టోర్నీలో గ్రూప్ 'ఇ'లో బరిలోకి దిగిన ఈస్ట్ బెంగాల్ జట్టు నాలుగు పాయింట్లతో 'టాప్' ర్యాంక్‌లో నిలిచి ముందంజ వేసింది.
కిచీ స్పోర్ట్స్ క్లబ్ (హాంకాంగ్)తో ఆదివారం జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌ను ఈస్ట్ బెంగాల్ 1-1తో 'డ్రా' చేసుకుంది. ఈస్ట్ బెంగాల్ తరఫున సంగీత (11వ నిమిషంలో), కిచీ స్పోర్ట్స్ క్లబ్ తరఫున హో ముయ్ మె (59వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. తొలి మ్యాచ్‌లో ఈస్ట్ బెంగాల్ 1-0తో ఫొనోమ్ పెన్ క్రౌన్ (కంబోడియా)పై గెలిచింది. ఈ రెండు మ్యాచ్‌ల్లో గోల్ చేయకపోయినా... తెలంగాణ అమ్మాయి, భారత జట్టు ఫార్వర్డ్ సౌమ్య గుగులోత్ ఈస్ట్ బెంగాల్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. గత సీజన్‌కుగాను భారత 'ఉత్తమ మహిళా ఫుట్‌బాలర్'గా ఎంపికైన సౌమ్య దూకుడుగా ఆడి తమ జట్టుకు గోల్ అవకాశాలను సృష్టించింది. ఆసియాలోని 12 క్లబ్ జట్లు పోటీపడే చాంపియన్స్ లీగ్ అక్టోబర్ నుంచి వచ్చే ఏడాది మే వరకు మూడు అంచెల్లో జరుగుతుంది.

# సంజు వేట.. గిల్‌కు తంటా.. గంభీర్‌కు తెచ్చేను తలపోటు!

**దేశవాళీలోనూ టీ20 క్రికెట్‌కు మరింత ఆదరణ ఉంది. ఐపీఎల్ తరహాలో ఆయా రాష్ట్రాల క్రికెట్ సంఘాలు టీ20 లీగ్‌లను నిర్వహిస్తున్నాయి. అంతర్జాతీయ క్రికెటర్లూ పాల్గొనడంతో ఆ టోర్నీలూ రసవత్తరంగా మారాయి. తాజాగా కేరళ క్రికెట్ లీగ్ సంజు శాంసన్ అదరగొట్టేస్తున్నాడు. ఇప్పుడు అతడి దూకుడు శుభ్‌మన్ గిల్ రీఎంట్రీకి ఎసరు తెచ్చేలా ఉంది. ప్రధాన్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు తలనొప్పిగా మారేలా ఉంది.**



కేరళ లీగ్‌లో సంజు శాంసన్ ఐదు ఇన్నింగ్స్‌ల్లో 368 పరుగులు చేశాడు. ప్రస్తుతం అత్యధిక పరుగుల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అతడికంటే ముందు అహ్మద్ ఇమ్రాన్ (7 ఇన్నింగ్స్‌ల్లో 379) కాస్త దూరంలోనే ఉండటం గమనార్హం. ఇక సంజు సగటు 73.60. స్ట్రైక్‌రేట్ 186.80. ఓపెనర్‌గా తన జట్టుకు అదిరే ఆరంభాలను ఇస్తున్నాడు. ఈ లీగ్‌లో ఇప్పటికే ఒక సెంచరీతోపాటు మూడు హాఫ్ సెంచరీలను తన ఖాతాలో వేసుకున్నాడు. తాజాగా జరిగిన మ్యాచ్‌లో 41 బంతుల్లో 83 పరుగులు చేశాడు. ఇందులో 9 సిక్స్‌లు ఉండటం గమనార్హం.

ఆసియా కప్‌లోనూ తన ఓపెనింగ్ స్థానంపై భయం లేదు. అతడిని పక్కన పెట్టే ఆలోచనను మేనేజ్‌మెంట్ చేయడం కష్టమేనని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరి శుభ్‌మన్ గిల్‌ను వైస్ కెప్టెన్ చేయడంతో అతడిని ఆడించే అవకాశాలు ఎక్కువే.

**ఏ స్థానంలో గిల్ వస్తాడో?**

ఓపెనింగ్ జోడీ అభిషేక్ శర్మ సంజు శాంసన్ ఫిక్స్ అయిపోయినట్లే. గిల్‌ను తీసుకోవాలంటే వన్‌డౌన్‌లోనే ఆడించాలి. అప్పుడు తెలుగు కుర్రాడు తిలక్ వర్మను పక్కన పెట్టాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇటీవల వన్‌డౌన్‌లో సూర్యకుమార్ బదులు తిలక్ బ్యాటింగ్‌కు దిగాడు. కెప్టెన్ సూర్య సెకండ్ డౌన్‌కు మారిపోయాడు. అంటే గిల్‌ను తుది జట్టులోకి తీసుకోవాలంటే తిలక్ త్యాగం చేయాల్సిందే. ఐదు, ఆరు, ఏడు స్థానాల్లో ఆల్‌రౌండర్లతోపాటు రింకు సింగ్ క్రీజ్‌లోకి వస్తాడు. మరి గంభీర్ ఆలోచన ఏంటనేది ఆసక్తికరంగా మారింది. రాబోయే టీ20 ప్రపంచకప్ టోర్నీకి సన్నాహకంగా భావిస్తోన్న ఆసియా కప్‌ను సద్వినియోగం చేసుకోవాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

**మిడిలార్డర్‌కు మారుస్తారా?**

ఒకవేళ శుభ్‌మన్ గిల్‌ను ఓపెనర్‌గానే తీసుకురావాలని భావిస్తే.. అప్పుడు సంజును మిడిలార్డర్‌కు తీసుకురావాల్సి ఉంటుంది. అయితే, సంజు ఆట తీరుపై ప్రభావం పడే అవకాశం లేకపోలేదనేది క్రికెట్ విశ్లేషకుల అంచనా. ఓపెనర్‌గా సూపర్ ఇన్నింగ్స్‌లు ఆడగలిగే ప్లేయర్‌ను స్థానం మారిస్తే తప్పకుండా ఆటతీరు దిగజారిపోయే ప్రమాదం ఉంది. గతంలోనూ సంజు చాలా ఇబ్బందిపడిన సందర్భాలున్నాయి. ఓపెనర్లుగా అభిషేక్, సంజునే కొనసాగించి.. గిల్, తిలక్ వర్మ, సూర్యకుమార్‌ను వరుసగా బరిలోకి దింపాలి. ఫినిషర్‌గా రింకు సింగ్‌ను ఆడించడమే ఉత్తమం. రింకు కూడా మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. అప్పుడు ఇద్దరు ఆల్‌రౌండర్లలో ఒకరినే ఎంచుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. కాబట్టి, తుది జట్టు ఎంపిక మేనేజ్‌మెంట్‌కు పెద్ద తలనొప్పిగా మారడం ఖాయం.

# కోహ్లి దేశీ బాయ్!.. రన్ మెషీన్ మాత్రం అతడే: గంభీర్

**ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ తర్వాత టీమిండియాతో పాటు హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌కు కూడా విశ్రాంతి లభించింది. దాదాపు నెలరోజులుగా ఈ మాజీ క్రికెటర్ ఎక్కువగా కుటుంబానికే సమయం కేటాయించాడు. ఇక ఇటీవల ఢిల్లీ ప్రీమియర్ లీగ్ -2025 ఫైనల్‌కు కూడా గౌతీ హాజరయ్యాడు.**




ఈ క్రమంలో ఓ ఫన్ సెగ్మెంట్‌లో గంభీర్ భాగమయ్యాడు. ఈ పదం వినగానే మీకు ఏ క్రికెటర్ గుర్తుకు వస్తారు అంటూ యాంకర్ అడుగగా.. ఈ ఢిల్లీ స్టార్ తనదైన శైలిలో సమాధానాలు ఇచ్చాడు. 'క్లచ్ (క్లిష్ట పరిస్థితులు, ఒత్తిడిలో గొప్పగా రాణించే ఆటగాడు' ఎవరన్న ప్రశ్నకు గంభీర్.. సచిన్ టెండుల్కర్ పేరు చెప్పాడు.

ఇక 'దేశీ బాయ్'గా విరాట్ కోహ్లిని అభివర్ణించిన గౌతీ.. స్పీడ్ అన్న పదం వినగానే తనకు భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా గుర్తుకువస్తాడన్నాడు. అదే విధంగా.. 'గోల్డెన్ ఆర్మ్ (పార్ట్ టైమ్ బౌలరే అయినా కీలక వికెట్లు పడగొట్టే ఆటగాడు)' అనగానే నితీశ్ రాణా పేరు చెప్పిన గంభీర్.. 'మోస్ట్ స్టైలిష్' అన్న పదానికి శుబ్‌మన్ గిల్ పేరు చెప్పాడు.

ఇక 'మిస్టర్ కన్సిస్టెంట్'గా రాహుల్ ద్రవిడ్‌ను పేర్కొన్న గంభీర్.. 'రన్‌మెషీన్' అనగానే తనకు వీవీఎస్ లక్ష్మణ్ గుర్తుకువస్తాడని తెలిపాడు. 'మోస్ట్ ఫన్నీ'గా రిషభ్ పంత్ పేరు చెప్పిన గంభీర్.. 'డెత్ ఓవర్ స్పెషలిస్టు'గా జహీర్ ఖాన్‌కు ఓటేశాడు.

కాగా 2024లో టీమిండియా టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత రాహుల్ ద్రవిడ్ హెడ్‌కోచ్ పదవి నుంచి తప్పుకోగా.. గంభీర్ ఆ బాధ్యతలు చేపట్టాడు. వన్డే, టీ20లలో కోచ్‌గా వరుస విజయాలు సాధించిన ఈ ఢిల్లీ మాజీ బ్యాటర్.. టెస్టుల్లో మాత్రం విఫలమయ్యాడు.

గంభీర్ మార్గదర్శనంలో స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో తొలిసారి 30తో వైట్‌వాష్‌కు గురైన టీమిండియా.. తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలో పదేళ్ల తర్వాత తొలిసారి బోర్డర్ గావస్కర్ ట్రోఫీ (31)తో కోల్పోయింది. అయితే, ఇటీవల ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా ఆండర్సన్ టెండుల్కర్ ట్రోఫీలో టీమిండియా మెరుగైన ప్రదర్శన కనబరిచింది.

విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ టెస్టు రిటైర్మెంట్ తర్వాత.. శుబ్‌మన్ గిల్ సారథ్యంలో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు.. ఐదు టెస్టుల సిరీస్‌ను 22తో సమం చేసింది. ఇందులో బర్మింగ్‌హామ్ టెస్టు విజయం ప్రత్యేకమైనది. ఈ వేదికపై తొలిసారి భారత్ టెస్టు గెలవడం విశేషం. ఈ సానుకూల ఫలితాలు గంభీర్‌కు కాస్త ఉపశమనం కలిగించాయి.

ఇక తదుపరి ఆసియా కప్2025 టోర్నమెంట్‌తో టీమిండియాతో పాటు గంభీర్ బిజీ కానున్నాడు. ఈసారి టీ20 ఫార్మాట్లో సెప్టెంబరు 928 వరకు ఈ టోర్నీ జరుగనుంది. కాగా ఈ ఏడాది గంభీర్ మార్గదర్శనంలో టీమిండియా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ 2025 సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.

ఇదిలా ఉంటే.. గతేడాది ప్రారంభమైన ఢిల్లీ ప్రీమియర్ లీగ్.. రెండో ఎడిషన్ ఆదివారం ముగిసింది. అరుణ్‌జైట్లీ స్టేడియంలో జరిగిన ఫైనల్లో.. నితీశ్ రాణా కెప్టెన్సీలోని వెస్ట్ ఢిల్లీ లయన్స్.. సెంట్రల్ ఢిల్లీ కింగ్స్‌ను ఆరు వికెట్ల తేడాతో ఓడించింది. తద్వారా డీపీఎల్ 2025 చాంపియన్‌గా అవతరించింది.